RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 24 సంచిక : 147 బుధవారం, నవంబర్ 18, 2026 , పేజీలు - 12 వెల : 2/-

భారత్, ఆసియాన్ దేశాలు కలిసి పనిచేయాలి

శాంతి, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి

■ భారత్, ఆసియాన్ దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

■ పోటీ కంటే సహకారానికే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



న్యూ ఢిల్లీ :ప్రపంచంలో ప్రస్తుతం ఒకదాని తర్వాత మరొకటి సంక్షోభాలు ఎదురవుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో దేశాల మధ్య పోటీ కంటే పరస్పర సహకారం ఎంతో అవసరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. శాంతి, స్థిరత్వం, స్పష్టమైన విధానాలతోనే భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. భారత్, ఆసియాన్ దేశాలు ఈ దిశగా కలిసి పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో జరిగిన 23వ భారత్-ఆసియాన్ సదస్సులో ఆయన మాట్లాడారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిసి ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని మోదీ గుర్తుచేశారు. ఇంతటి ప్రజాబలం ఉన్న ప్రాంతానికి ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆ ప్రాంతాన్ని

మిగతా 2లో...

ప్రజల ఆశీర్వాదమే నా బలం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు..



ములుగు, నవంబరు 17: ప్రజల కోసం పోరాటం చేసిన నాటి నుంచి నేటి వరకు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితమైందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా

మిగతా 2లో...

ప్రపంచస్థాయి

ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా హైదరాబాద్

■ షాద్‌నగర్ పారిశ్రామిక ప్రగతిలో మరో మైలురాయి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి, నవంబర్ 17: ప్రపంచ స్థాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఏరోస్పేస్ గ్లోబల్ సప్లై చైన్‌లో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌కు గుర్తింపు తెస్తామని తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు తిగాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన జేఈహెచ్ ఏరోస్పేస్ సంస్థతోపాటు టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సంస్థ ఏర్పాటుతో విమాన విడిభాగాల తయారీ, మరమ్మతులకు అవసరమైన అధునాతన టూల్స్ అందుబాటులోకి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.విమానాలు, విమాన ఇంజిన్ల తయారీ, నిర్వహణకు ప్రత్యేక పరికరాలు తయారవుతాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఇప్పటివరకు విదేశాలపై ఆధారపడుతున్న టూలింగ్ అవసరాలకు ఇకపై స్థానికంగానే తయారవుతాయని అన్నారు. ఏరోస్పేస్ రంగంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులే

మిగతా 2లో...

బాల కార్మికుడిగా జీవన పోరాటం దేవేంద్రకుమార్ గుప్తా

సేవా ప్రస్థానం

■ ప్రతి సమస్యనూ ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయడంతో పాటు సమాజంలో వెనకబడిన వారి జీవితాల్లో దేవేంద్రకుమార్ గుప్తా వెలుగులు నింపుతున్నారు.



విజయవాడ: తోటి చిన్నారులతో కలసి ఆడుకునే వయసులో ఎదుర్కొన్న కష్టాలు. ఆ బాలుడిని రాటుదేలేలా చేశాయి. ఆ తర్వాత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు బాటలు పడ్డాయి. రెండేళ్లు కూడా నిండని చిరుప్రాయంలో ఉన్న తనను, ఇంకా కళ్లు తెరవని మూడు రోజుల పసికందు అయిన చెల్లెల్ని తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిపోయారు. దక్షిణ దిల్లీలోని ఓ మురికివాడలో నివసిస్తున్న దేవేంద్రకుమార్ గుప్తాకు అప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయి. ప్రతి సమస్యనూ ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయడంతో పాటు సమాజంలో వెనకబడిన వారి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నారు.దేవేంద్రకుమార్ బాల్యం సాఫీగా సాగలేదు. బడికి వెళ్లాల్సిన వయసులో బాలకార్మికుడిగా మారాల్సి వచ్చింది. దిల్లీలో బెలూన్లు అమ్ముతూ, వచ్చే అరకొర డబ్బుతో బతుకు పోరాటం చేశారు. చెల్లెలి బాగోగుల్ని భుజాన వేసుకున్నారు. ఓ వైపు కడు పేదరికం, మరోవైపు డ్రగ్స్, మత్తు పదార్థాలకు నిలయమైన మురికివాడలో జీవనం.

మిగతా 2లో...

విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి రామోజీరావు



విజయవాడ: దివంగత రామోజీరావును కలిసిన ప్రతి సందర్భంలోనూ తాను ఆశ్చర్యపోయేవాడినని, దేశంలోని సమస్యలకు పరిష్కారం, ఆ పరిష్కారంలో స్పష్టత, స్థిరత్వం ఉండేలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

మిగతా 2లో...

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి

సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం

■ గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్వోసీ ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

■ ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు.



రాయ్‌పూర్ :సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల వేగం పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీతోనూ చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎంను రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ఎన్వోసీ కీలకంఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ సీఎంవో తెలిపింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసిన బృందంలో రేవంత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ కీలకంగా మారింది.

మిగతా 2లో...

కాంగ్రెస్ మేనిఫెస్టోకు, నయవంచనకు

నేటితో మూడేళ్లు

■ మేనిఫెస్టో తమకు భగవద్గీత అని మూడేళ క్రితం టీపీసీసీగా రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

■ 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఏది?

■ హామీలు నెరవేరిస్తే రేవంత్‌కు శాలువా కప్పి స్వాగతిస్తా



కాంగ్రెస్ మేనిఫెస్టోకు, ఆ పార్టీ నయవంచనకు నేటితో మూడేళ్లు అని మాజీ మంత్రి హరీశ్‌రావు

మిగతా 2లో...

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం.. రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 17:

రాష్ట్రంలో ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఒంటెత్తు పోకడలతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఒప్పుకోమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంపై మేధావులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యావేత్తలతో చర్చలు జరపాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు తప్పని చెప్పుకొచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్‌గా భావించొద్దని హితవుపలికారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించటం లేదని.. కానీ ఈ మార్పు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సమయం ప్రాసెస్ జరగాలని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న

మిగతా 2లో...

ఏళ్లనాటి సమస్యకు చెక్

పోలీస్ పదోన్నతులకు లైన్ క్లియర్



హైదరాబాద్, నవంబర్ 17:

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోలీసు అధికారుల పదోన్నతుల ప్రక్రియకు ఎట్టకేలకు పరిష్కార మార్గం సుగమమవుతోంది. సీనియారిటీ వివాదాలు, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ , ఖాళీలు, అర్హతలకు సంబంధించిన అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు డీజీపీ సి.వి. ఆనంద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కోర్టు వివాదాలకు తావులేకుండా అధికారుల మధ్య ఏకాభిప్రాయం సాధించడంలో కీలక ముందడుగు వేశారు.ఈ క్రమంలో మంగళవారం డీజీపీ కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్ఐలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన అధికారులు

మిగతా 2లో...

సోనియా గాంధీ ఆత్మకథలో

తెలంగాణ ప్రస్తావన ఏది?



హైదరాబాద్, నవంబర్ 17:

సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్' పుస్తకంపై బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ స్పందించారు. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మేనని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటుంటారని.. మరి ఆమె ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణపై కాంగ్రెస్‌కు ఎన్నడూ నిజమైన ప్రేమ లేదని.. రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ ఆరోపించారు.'సోనియా గాంధీ ఆత్మలో తెలంగాణ లేదు.. గుండెల్లో తెలంగాణ లేదు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదు.. తెలంగాణ ప్రజల పోరాట ఫలితం. కేసీఆర్ నాయకత్వంలో సాగిన ప్రజా ఉద్యమమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అసలు కారణం. తెలంగాణ ప్రజలు సృష్టించిన రాజకీయ అనివార్య పరిస్థితులకు తలొగ్గే కాంగ్రెస్

మిగతా 2లో...

సంపాదకీయం

డిజిటల్ మృగాళ్లపై ఉక్కుపాదం మోపాలి!

● మహిళల ఆత్మగౌరవంపై సామాజిక మాధ్యమాల్లో దాడులు.. ఏఐతో అసభ్య చిత్రాల సృష్టి ● కఠిన చట్టాలు, వేగవంతమైన చర్యలతోనే సైబర్ వేధింపులకు అడ్డుకట్ట



సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచం అరచేతిలోకి వచ్చేసింది. సమాచార మార్పిడి నుంచి విద్య, వైద్యం, వ్యాపారం వరకు ప్రతి రంగంలో అంతర్జాలం కీలక పాత్ర పోషిస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) రాకతో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఈ సాంకేతిక అభివృద్ధి కొందరు దుర్మార్గులకు మహిళలను వేధించే ఆయుధంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేయడం, వారి చిత్రాలను మార్ఫింగ్ చేయడం, ఏఐ సాయంతో నకిలీ అశ్లీల దృశ్యాలు సృష్టించి ప్రచారం చేయడం వంటి వికృత చర్యలు పెరుగుతున్నాయి. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ డిజిటల్ మృగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది. **అభిప్రాయ భేదాలకు బూతులే సమాధానమా?** ఇటీవల తెలంగాణ జానపద గాయని మధుప్రియ, యాంకర్ శివజ్యోతిపై రాజ్ బోడా అనే యూట్యూబర్ చేసిన అసభ్య వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. మహిళా కళాకారిణులను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జానపద కళాకారుల వర్గాలు తీవ్రంగా స్పందించాయి. నవంబర్ 12న సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఒక కళాకారిణి పాడిన పాట నచ్చకపోతే విమర్శించవచ్చు. ఆమె రాజకీయ అభిప్రాయాలతో విభేదించవచ్చు. కానీ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబ సభ్యులను ప్రస్తావిస్తూ అసభ్యంగా దూషించడం ఎంతవరకు సమంజసం? ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుంది. అదే సమయంలో ఇతరుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. విమర్శకు విమర్శతో సమాధానం చెప్పాలి. వాదనకు వాదనతో ఎదుర్కోవాలి. అంతేకానీ మహిళల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ బూతు పదజాలంతో దాడి చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు తమకు నచ్చని అభిప్రాయాలను వ్యక్తం చేసిన మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారి ఫొటోలు, కుటుంబ వివరాలు సేకరించి అవమానించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ధోరణి వ్యక్తిగత స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా మారుతోంది. **ఏఐతో అశ్లీల చిత్రాలు.. ప్రమాదకర పరిణామం** కృత్రిమ మేధ సాంకేతికత అందుబాటులోకి రావడంతో డిజిటల్ వేధింపులు మరింత ప్రమాదకరంగా మారాయి. ఇతరుల ముఖాలను ఉపయోగించి వారు చేయని పనులను చేసినట్లుగా చూపించే నకిలీ వీడియోలు, చిత్రాలను సృష్టించడం సులభమైంది. ముఖ్యంగా మహిళల ఫొటోలను ఉపయోగించి అసభ్యకర దృశ్యాలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. వారి కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలు కూడా ప్రభావితమవుతున్నాయి. 2023 నవంబర్‌లో నటి రష్మిక మందన్న ముఖాన్ని మరో మహిళ వీడియోకు జోడించి రూపొందించిన డీప్‌ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఇటీవల నటి జాన్వీ కపూర్‌ను అసభ్యంగా చూపించేలా ఏఐతో రూపొందించిన వీడియో ప్రచారంలోకి రావడం మరోసారి తీవ్ర ఆందోళన కలిగించింది. దీనిపై పలువురు సినీ ప్రముఖులు స్పందించారు. అనుష్క శెట్టి, కీర్తి సురేష్, శ్రియ శరణ్ తదితర నటీమణుల చిత్రాలను కూడా మార్ఫింగ్ చేసి అసభ్యంగా ఉపయోగిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఒక మహిళ సినిమా రంగంలో పనిచేస్తున్నా, బహిరంగంగా కనిపిస్తున్నా, సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్నా ఆమె వ్యక్తిగత జీవితంపై ఇతరులకు ఎలాంటి అధికారం లభించదు. ఒకరి రూపాన్ని, గొంతును, చిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించడం సృజనాత్మకత కాదు. అది వ్యక్తిగత గోప్యత, ఆత్మగౌరవంపై దాడి. ఏఐ సాంకేతికతను అభివృద్ధికి ఉపయోగించాల్సింది పోయి ఇతరులను అవమానించేందుకు వినియోగించడం సమాజానికి ప్రమాదకరం. **పార్లమెంటరీ నివేదికలో ఆందోళనకర అంశాలు** దేశంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న సైబర్ నేరాల తీవ్రతను పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ నివేదిక స్పష్టం చేసింది. 2026 మార్చి 23న సమర్పించిన నివేదిక ప్రకారం, జాతీయ నేర గణాంకాల సంస్థ వివరాల మేరకు 2017 నుంచి 2022 మధ్య మహిళలపై సైబర్ నేరాలు సుమారు 239 శాతం పెరిగాయి. 2019 నుంచి 2025 ఏప్రిల్ వరకు మహిళలు, పిల్లలకు సంబంధించిన 2.48 లక్షలకు పైగా ఫిర్యాదులు జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌కు అందాయి. ఈ గణాంకాలు దేశంలో డిజిటల్ వేధింపులు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో తెలియజేస్తున్నాయి. పరువు పోతుందనే భయం, కుటుంబ సభ్యుల ఒత్తిడి, సమాజంలో అవమానానికి గురవుతామనే ఆందోళనతో అనేకమంది బాధితులు పోలీసులను ఆశ్రయించడం లేదు. కొందరు తమపై జరిగిన వేధింపులను బయటకు చెప్పుకోలేక మౌనంగా బాధపడుతున్నారు. ఈ పరిస్థితి నేరగాళ్లకు మరింత ధైర్యాన్ని ఇస్తోంది. ఆన్‌లైన్‌లో వెంటాడటం, నకిలీ ఖాతాలతో వేధించడం, వ్యక్తిగత చిత్రాలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు పొందడం వంటి నేరాలు పెరుగుతున్నాయి. మరోవైపు పోలీసు శాఖల్లో సాంకేతిక నిపుణుల కొరత, డిజిటల్ ఫోరెన్సిక్ సదుపాయాల లోపం, దర్యాప్తులో జాప్యం బాధితులకు న్యాయం అందడంలో అడ్డంకులుగా మారుతున్నాయి. **చట్టాలున్నా అమలులోనే అసలు సమస్య** మహిళలపై సైబర్ వేధింపులను అరికట్టేందుకు దేశంలో చట్టాలు ఉన్నాయి. భారతీయ న్యాయ సంహితలోని 75, 77, 78, 79 సెక్షన్లు, సమాచార సాంకేతిక చట్టంలోని 66ఇ, 67, 67ఎ సెక్షన్లు నేర స్వభావాన్ని బట్టి వర్తిస్తాయి. పిల్లలకు సంబంధించిన లైంగిక కంటెంట్ విషయంలో పోక్సో చట్టం, ఐటీ చట్టంలోని 67బి సెక్షన్ కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే చట్టాలు ఉండటం మాత్రమే సరిపోదు. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించాలి. డిజిటల్ ఆధారాలు చెరిపివేయకముందే వాటిని సేకరించాలి. నకిలీ ఖాతాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. కేసుల దర్యాప్తులో అనవసర జాప్యం లేకుండా చూడాలి. బాధిత మహిళలనే అనుమానిస్తూ ప్రశ్నించడం, వారి వ్యక్తిగత జీవితాన్ని బహిర్గతం చేయడం వంటి చర్యలకు తావివ్వకూడదు. సామాజిక మాధ్యమాల సంస్థల బాధ్యత కూడా తక్కువేమీ కాదు. మహిళలపై అసభ్యకర పోస్టులు, నకిలీ చిత్రాలు, వీడియోలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి వాటిని తొలగించాలి. నేరానికి పాల్పడిన ఖాతాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా కాలయాపన చేసే సంస్థలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. **రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి వీడాలి** మహిళలపై సామాజిక మాధ్యమాల్లో దాడులు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు తమకు అనుకూలమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం సరికాదు. అధికార పక్షానికి చెందిన మహిళలైనా, ప్రతిపక్షాలకు చెందిన మహిళలైనా ఒకే విధమైన గౌరవం, రక్షణ లభించాలి. తమ పార్టీ సామాజిక మాధ్యమ విభాగాల్లో మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసే వారిపై పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.

(మొదటి పేజీ తరువాయి)

భారత్, ఆసియాన్ దేశాలు కలిసి

శాంతి, స్థిరత్వానికి నిలయంగా మార్చే సామర్థ్యం భారత్, ఆసియాన్ దేశాలకు ఉందని చెప్పారు. ఇందుకు అవసరమైన సంకల్పం కూడా ఉభయ పక్షాలకు ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు థీమ్ 'నావిగేటింగ్ అవర్ ఫ్యూచర్ టుగెదర్' (మన భవిష్యత్తును కలిసి నిర్మించుకోవడం) ఎంతో ప్రాధాన్యం కలిగినదని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచం వరుస సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ఆ థీమ్ మరింత అవసరమని చెప్పారు. దేశాల మధ్య పరస్పర నమ్మకం, సహకారం పెరిగితేనే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలమని ఆయన అభిప్రాయపడ్డారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతో కొత్త ఊపుభారత్, ఆసియాన్ దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో యాక్ట్ ఈస్ట్ పాలసీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆ విధానం వల్ల ఇరు పక్షాల మధ్య సంబంధాలకు కొత్త ఊపు వచ్చిందన్నారు. గతంలో ఉమ్మడి సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వానికి మాత్రమే పరిమితమైన భాగస్వామ్యం ఇప్పుడు అనేక కొత్త రంగాలకు విస్తరించిందని వివరించారు. డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, అంతరిక్ష రంగాల్లో కూడా భారత్, ఆసియాన్ దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా కొత్త రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడం అవసరమని సూచించారు. ఆ రంగాల్లో పరస్పర భాగస్వామ్యం రెండు వైపులా అభివృద్ధికి ఉపయోగపడుతుందని మోదీ పేర్కొన్నారు. 2014 నుంచి భారత్, ఆసియాన్ దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంచేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపు 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి సంబంధించి 10 వేలకు పైగా స్కాలర్‌షిప్‌లు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతోపాటు రెండు ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని చెప్పారు. తొమ్మిది దేశాలకు నేరుగా విమానాలుభారత్, ఆసియాన్ దేశాల మధ్య రవాణా, పర్యాటక సంబంధాలు కూడా పెరుగుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్ నుంచి ఆసియాన్‌లోని తొమ్మిది దేశాలకు నేరుగా విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ మార్గాల్లో ప్రయాణాలు పెరగడంతోపాటు పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. ఇది ఇరు ప్రాంతాల మధ్య సన్నిహిత సంబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏడాది తాను ఆసియాన్ దేశంలో పర్యటించడం ఇది మూడోసారి అని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. భారత్‌కు ఆసియాన్ ఎంత ముఖ్యమో ఈ పర్యటనలు తెలియజేస్తున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల అభివృద్ధి ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందితే మరో ప్రాంతానికీ దాని ప్రయోజనాలు అందుతాయని వివరించారు. 2045, 2047 లక్ష్యాలపై ఆశాభావంఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు మంచి అవకాశాలను కల్పిస్తాయని మోదీ అన్నారు. 2045 నాటికి ఆసియాన్ దేశాలు సాధించాలనుకుంటున్న అభివృద్ధి లక్ష్యాలు, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న లక్ష్యం ఒకదానికొకటి తోడ్పడగలవని చెప్పారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఉమ్మడి ప్రయత్నాలు అవసరమని అభిప్రాయపడ్డారు. గత 12 ఏళ్లలో భారత్, ఆసియాన్ మధ్య భాగస్వామ్యానికి కొత్త దిశను చూపించామని తెలిపారు. ఇకపై కూడా కలిసి పనిచేస్తూ ఈ ప్రాంత భవిష్యత్తుకు కొత్త ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రధాని సూచించారు. ఆసియాన్ ఐక్యతకు, ప్రాంతీయ వ్యవహారాల్లో ఆ సంస్థకు ఉన్న ప్రధాన స్థానానికి భారత్ ఎప్పటికీ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్, ఆసియాన్ మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఈ సదస్సు ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సురక్షితమైన, అందరినీ కలుపుకుపోయే, అభివృద్ధి చెందిన ఇండో- పసిఫిక్ ప్రాంత నిర్మాణానికి ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని అన్నారు. మరోవైపు, ఈ ఏడాది సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌ను నరేంద్ర మోదీ అభినందించారు. ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంతోపాటు భారత్‌తో సమన్వయ బాధ్యతల్లో ఫిలిప్పీన్స్ అందించిన సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఆసియాన్ నేతలతో ఈ తరహాలో తాను పాల్గొంటున్న సమావేశం ఇది పదమూడోదని తెలిపారు. భారత్‌కు ఈ ప్రాంతంతో ఉన్న సంబంధాలకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజల ఆశీర్వాదమే నా బలం

మంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు ప్రజాయుద్ధంలో తుపాకీ చేతబట్టి ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పోరాటం చేశానని, నేడు ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీకి వెళ్లి మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. తన జీవితంలో వచ్చిన ఈ మార్పు, రాజకీయంగా తాను ఎదిగిన స్థానం అంతా ప్రజలు అందించిన ఆదరణ, ఆశీర్వాదం వల్లే సాధ్యమైందని భావోద్వేగంతో తెలిపారు. నాడు పోరాట మార్గంలో ఉన్నా.. నేడు ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా తన లక్ష్యం మాత్రం ఒక్కటేనని, ప్రజల పక్షాన నిలబడటం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సమాజంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల ద్వారా అండగా నిలవడమే లక్ష్యమని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఏ ఒక్క పేద కుటుంబం కూడా సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నూతన పింఛన్ల పంపిణీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవనానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో ములుగు ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

బాల కార్మికుడిగా జీవన పోరాటం

ఆ నరకకూపం నుంచి బయటపడేందుకు దిల్లీ పోలీసు అనుబంధ విభాగమైన కమ్యూనిటీ పోలీసింగ్‌లో వాలంటీర్‌గా చేరారు. ఆ నిర్ణయమే దేవేంద్రకుమార్ జీవితాన్ని మలుపు తిప్పింది. తన చెల్లెల్ని బాల్య వివాహం నుంచి కాపాడేందుకు పెద్ద పోరాటమే చేశారు. అనేక సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. ఈ ధైర్యం, పోరాటపటిమ నుంచి పుట్టిందే "లాడ్లీ ఫౌండేషన్". 2012లో చిన్న ఆశయంగా ప్రారంభమైన ఈ స్వచ్ఛంద సంస్థ. పలు విధాలుగా విస్తరించి సామాజిక ఉద్యమంగా మారింది. "సమాజం ఒక కాన్వాస్ దానిపై అద్భుతమైన చిత్రాన్ని గీయాల్సింది మనమే" అన్నది దేవేంద్రకుమార్ గుప్తా నినాదం. ఫౌండేషన్ ద్వారా 35 లక్షల మంది జీవితాల్లో వెలుగులు నిండాయి. "ఈ-పాఠశాల", "ప్రాజెక్టు సక్షమ్" ద్వారా 2.57 లక్షల మంది అనాథలు, పేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందింది. సహేలి, కన్యపూజ వంటి కార్యక్రమాల ద్వారా 12.80 లక్షల మందికి రక్తహీనత నివారణ, రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ, వ్యాధి నిరోధక టీకాలపై బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. వాష్ (వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్) కార్యక్రమం కింద 6 లక్షల మందికి పారిశుద్ధ్య సదుపాయాలు అందించారు. 45 వేల మంది యువకులను డ్రగ్స్, నేరాల బారిన పడకుండా జోష్ ప్రాజెక్టు ద్వారా రక్షించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు, నయవంచనకు

ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. గొప్పగా చెప్పుకున్న అభయహస్తం హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ మొండి హస్తంగా మారిందని ఆరోపించారు. మేనిఫెస్టో తమకు భగవద్గీత అని, దానిని తప్పకుండా అమలు చేస్తామని మూడేళ్ల క్రితం ఇదే రోజున ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో టీపీసీసీగా ఉన్న రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మూడేళ్లు గడిచినా ఆ హామీలకు దిక్కులేదన్న ఆయన, వాటి అమలు ఊసే లేదని ఆక్షేపించారు. ఓట్లు వేసిన ప్రజలనే కాదు, ఒట్లు వేసి దేవుళ్లను, పవిత్ర గ్రంథాలను సైతం సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. గాంధీ భవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ఘాటుగా ప్రశ్నించారు. మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఆశలను ఆవిరి చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాయ మాటలు, నయ వంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని, ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం 38 కేబినెట్ సమావేశాలు నిర్వహించినా, 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని హరీశ్ రావు నిలదీశారు. మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, హామీల అమలును గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోనియా గాంధీ ఆత్మకథలో

రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమ ఉప్పెనలో కొట్టుకుపోతామన్న భయంతోనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. తెలంగాణపై కాంగ్రెస్‌కు ఎన్నడూ నిజమైన ప్రేమ లేదు. సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం.. కాంగ్రెస్ ప్రచారంలోని డొల్లతనాన్ని బయటపెట్టింది. తెలంగాణ చరిత్రను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవాలని చూడటం సిగ్గుచేటు' అంటూ కేటీఆర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. పీవీ నరసింహారావు కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణీదేవి.. సోనియాగాంధీ ఆత్మకథపై విమర్శలు గుప్పించారు. 'పీవీపై అంత ప్రేమ ఉంటే అయన అంత్యక్రియలను ఢిల్లీలో ఎందుకు నిర్వహించలేదు. తెలంగాణ నాయకత్వం, ప్రజల పట్ల సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ నిజమైన అభిమానం లేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ అవసరాల కోణంలోనే చూసింది. తెలంగాణ సాధనలో ప్రజల త్యాగాలను, కేసీఆర్ నాయకత్వాన్ని విస్మరించే ప్రయత్నం చేస్తూ అబద్దాలను ప్రచారం చేస్తోంది. కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, కేసీఆర్ నాయకత్వంలోని ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాభిక్ష కాదు.. ప్రజల పోరాటంతో సాధించుకున్న హక్కు. తెలంగాణ ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ చెరిపివేయలేదు' అంటూ ఆమె కాంగ్రెస్‌పై మండిపడ్డారు.

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

విద్యావిధానంలో మార్పు చేస్తున్నప్పుడు కచ్చితంగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలని కవిత అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అడిగితే ఎదురుదాడి చేసే పరిస్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. పది తరగతి తర్వాత ఇంటర్‌కు వెళ్తున్న వారిలో 10లో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని చెబుతున్నారని.. కానీ అది గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల లెక్కలు అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. పూర్తిగా ఓవరాల్‌గా చూస్తే మాత్రం డ్రాప్ అవుట్స్ లెక్క 16 శాతంగానే ఉందని చెప్పుకొచ్చారు. గవర్నమెంట్‌లో పదో తరగతి చదివిన విద్యార్థులు కూడా ఆ తర్వాత ప్రైవేట్‌లోనో, ఇతర కోర్సుల్లోనో చేరుతున్నారని కవిత అన్నారు. నిజానికి అలా జరిగితే కూడా గవర్నమెంట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వం తప్పే అని తెలిపారు. డ్రాప్ అవుట్లకు సంబంధించి చాలా కారణాలున్నాయని.. నీతి ఆయోగ్ కూడా చాలా కారణాలు చెప్పిందన్నారు. ముఖ్యంగా డబ్బులు లేకపోవటమే మొదటి కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని పరిస్థితి కూడా కారణమే అని చెప్పుకొచ్చారు. డ్రాప్ అవుట్లలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే ఉంటున్నారని.. ఈ పరిస్థితిని నివారించేందుకు గుజరాత్‌లో నమో లక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ చీఫ్ అన్నారు. డైరెక్ట్‌గా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల ఖాతాల్లోకే ఏటా రూ.928 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా అక్కడ డ్రాప్ అవుట్లలో 16 శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అలాంటి పథకాన్ని అమలు చేస్తే డ్రాప్ అవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువగా విద్యార్థినిలే ఉంటున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. కానీ ఆయన లెక్కలు తప్పన్నారు.

ఏళ్లనాటి సమస్యకు చెక్

ఈ సమావేశంలో పాల్గొన్నారు. పదోన్నతులకు సంబంధించిన సీనియారిటీ, రోస్టర్ పాయింట్లు, ఖాళీలు, అర్హతలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

తొలి విడతలో 54 మంది డీఎస్పీలకు పదోన్నతులు

డీఎస్పీ స్థాయి అధికారులకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు తొలి విడతలో 54 పోస్టులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెండో విడతలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారుల ప్రమోషన్ ప్యానళ్లను సిద్ధం చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 74 ప్రకారం పదోన్నతుల ప్రక్రియ చేప ట్టాల్సి ఉన్నప్పటికీ, సీనియారిటీ అంశంపై కొందరు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వివాదాలు తలెత్తాయి. నేపథ్యంలోకమిటీనివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, సంబంధిత నిబంధనలను సమావేశంలో సమీక్షించారు.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ

ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసినప్పుడు బ్యాక్ వాటర్ కారణంగా ఛత్తీస్ గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. గతంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంసమ్మక్క సాగర్ ప్రాజెక్టును మొదట కాంతనపల్లి వద్ద ప్రతిపాదించినప్పుడు ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రతా మౌలిక సదుపాయాలతో పాటు 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడుతుందని గుర్తించడంతో ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురి కానుంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9 కోట్ల 88లక్షలను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్?లోనే చెల్లించింది. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరవు

వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

- విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి
- చల్వాయిలో రూ.3.19 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన
- మూడు గ్రామాల్లో 1,550 మంది విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17 గోవిందరావుపేట :మంగళవారం ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం చల్వాయి గ్రామంలో రూ.3.19 కోట్ల అం చనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేం ద్రానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో చల్వాయి పరిసర గ్రామాలకు గోవిందరావుపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా జరిగేదని, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని చల్వాయిలో నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.19 కోట్లతో నిర్మించనున్న ఈ ఉపకేంద్రం ద్వారా చల్వాయి, మాచాపూర్, బుస్సాపూర్ గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు.

రైతులు, గృహ వినియోగదారుల విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, తక్కువ వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో మండలానికి ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయడమే కష్టంగా ఉండేదని, ప్రస్తుతం ప్రజల అవసరాలకు అనుగుణంగా రెండు, మూడు గ్రామాలకు ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ములుగు ప్రాంతంలోని పలు మండలాల్లో ఇప్పటివరకు 14 విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించుకున్నట్లు మంత్రి తెలిపారు. మరికొన్ని ఉపకేంద్రాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అదనంగా సుమారు 20 ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నామన్నారు.నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులు వేగవంతంగా, నాణ్యతతో జరిగేలా చల్వాయి, మా చాపూర్, బుస్సాపూర్ గ్రామాల సర్పంచులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని మంత్రి సూచించారు. రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సహకరించాలన్నారు. ఉపకేంద్రం కోసం కృషి చేసినట్లుగానే దాని నిర్మాణం పూర్తయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రామప్ప, లక్నవరం జలవనరుల అనుసంధానంతో భవిష్యత్తులో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని, అందుకు అనుగుణంగా వ్యవసాయ విద్యుత్ అవసరాలు కూడా పెరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి కోసం మోటార్ల వినియోగం పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారి వెంట ఉన్న ఈ ప్రాంతంలో భవిష్యత్తులో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు విస్తరించినా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.గ్రామాల్లో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్లు, కిందికి వేలాడుతున్న తీగలు, ఇతర విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదే శించారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతం చేయ డంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి అదనపు ప్రతిపాదనలు సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

రూ.3.19 కోట్ల అంచనా వ్యయంతో 5 ఎంవీఏ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా చల్వాయి, మాచాపూర్, బుస్సాపూర్ గ్రామాల్లోని 580 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులతో పాటు 970 మంది ఇతర వినియోగదారులు కలిపి మొత్తం 1,550 మందికి ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 7.8 కిలోమీటర్ల మేర 33 కేవీ విద్యుత్ లైన్, 10.40 కిలోమీటర్ల మేర 11 కేవీ విద్యుత్ లైన్‌తో పాటు నాలుగు విద్యుత్ ఫీడర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఉపకేంద్రం అందుబాటులోకి వస్తే గోవిందరావుపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి సరఫరా అవుతున్న చల్వాయి 11 కేవీ ఫీడర్‌పై విద్యుత్ భారం తగ్గడంతో పాటు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది.

ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల వ్యాఖ్యలను ఖండించిన రాజనాల



వరంగల్ నవంబర్ 17;మంథనిలో విలేకరుల జీసమావేశంలో అగ్రికల్చర్ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ నెక్ట్ అధికారంలో రాదు అని పేర్కొనడాన్ని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా ఖండించారు.మంగళ వారం వరంగల్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ

ఎలెనో ఎఫెక్ట్ వల్ల. గత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ఇంప్లిమెంట్ చేసిన ప్రభుత్వం అధికారం కోల్పోయింది అని అప్పుడు తెలంగాణ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యేలు మనసులో ఉన్న మాటలను నేను తెలియజేస్తున్నాను పేర్కొనదాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 45 లక్షల మంది కొత్త పెన్షన్లు ఇవ్వడం జరిగింది ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా అధికారం కోల్పోయిన కోల్పోతుందని సీఎం రేవంత్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తుమ్మల అనడం హేయనీయమన్నారు. తుమ్మల నాగేశ్వరావు టిడిపిలో మంత్రిగా టిఆర్ఎస్ లో మంత్రిగా ఇప్పుడు కాంగ్రెస్ లో మంత్రిగా అన్ని పార్టీలో పనిచేసి ఇప్పుడు ఏ కొత్త పార్టీలో వెళ్లడానికి ఆలోచించి చేస్తున్నాడని అని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు...

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా



- సయ్యద్. అఫ్జల్ పాషా

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17 ఏటూరు నాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ , టీవీ 5 రిపోర్టర్ సయ్యద్ .అబ్జల్ పాషా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.తనను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక చేసినందుకు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.గత 22 సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో పని చేస్తూ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి లో యూనియన్ లో కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేశారు.అబ్జల్ పాశం మాట్లాడుతూ ములుగు జిల్లా జర్నలిస్టుల సమస్యలు ఏమైనా నా దృష్టికి వస్తే తప్పకుండా రాష్ట్ర నాయకులు తెలియజేసి జర్నలిస్టులకు రావలసిన తెలంగాణ ప్రభుత్వం నుంచి రావలసిన ఇండ్లు హెల్త్ కార్డులే జర్నలిస్టుల సమస్యలు తప్పకుండా రాష్ట్ర నాయకులకు తెలియజేసి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు దీనితో ఏటూరు నాగారం మంగపేట వాజేడు జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు

నిరుపేదలకు ఆర్థిక భద్రత.. చేయూత పింఛన్లతో భరోసా

- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు.. చేయూతతో ఆర్థిక ఆసరా
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17గోవిందరావుపేట:
మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంట్లో మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబమంతా సంతోషంగా ఉంటు ందని, మహిళలు ప్రతి అవసరానికి ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికం గా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్ల మంజూరులో అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులతో పాటు వివిధ వర్గాలకు చెందిన అర్హులకు పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.తలసేమియా బాధితులకు సైతం నూతనంగా పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రక్త మార్పిడి కోసం తలసేమియా బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నానని, వారికి ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరాన్ని గుర్తించి పింఛన్ల సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరి ఆర్థికంగా ఎదగాలని మంత్రి సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో పేద మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాలకు రుణ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకునే రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని, సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలు కూడా చేరి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన పెట్టుబడిని సమకూర్చేలా మహిళా సంఘాల ద్వారా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇంటి పునాది నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం ద్వారా లబ్ధిదారులు ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా సదుపాయం కల్పిస్తున్నామని, సభ్యురాలు మరణించిన సందర్భంలో రూ.2 లక్షల వరకు రుణ బీమా రక్షణ ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రుణాలు తీసుకున్న మహిళల కుటుంబాలు అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పిస్తున్నామన్నారు.మహిళా సంఘాలకు కేవలం రుణాలే కాకుండా ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, దీని ద్వారా సంఘాలకు ఆదాయం సమకూరుత ుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల సమీపంలో ఇందిరమ్మ క్యాంటీన్లు, టిఫిన్ కేంద్రాల ఏర్పాటుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పెట్టుబడిని రుణాల రూపంలో అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.మహిళలకు కుట్టు శిక్షణ అందించడంతో పాటు కుట్టు మిషన్లు సమకూర్చడం, వస్త్ర దుకాణాలు, కిరాణా దుకాణాల నిర్వహణ, పాల విక్రయ కేంద్రాలు, కూరగాయల దుకాణాలు, ఇతర చిరు వ్యాపారాల ఏర్పాటుకు రుణాలు అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మహిళలు తమకు ఆసక్తి ఉన్న ఉపాధి కార్యక్రమాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లిస్తూ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, బూట్లు, బ్యాగులు తదితర సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పేద కుటుంబాలపై విద్యా భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అర్హత ఉండి ఇప్పటికీ పింఛన్లు అందని వారు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని, పింఛన్ల మంజూరులో ఎలాంటి వివక్షకు తావులేకుండా అర్హత ఆధారంగానే ప్రయోజనాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

గోవిందరావుపేట మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో మొత్తం 487 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. గ్రామ పంచాయతీల వారీగా బాలాజీనగర్‌లో 7 మందికి, బుస్సాపూర్‌లో 18 మందికి, చల్వాయిలో 71 మందికి, గాంధీనగర్‌లో 16 మందికి, గోవిందరావుపేటలో 77 మందికి, కార్లపల్లిలో 14 మందికి, కోటగడ్డలో 7 మందికి, లక్నవరంలో 28 మందికి, లక్ష్మీపూర్‌లో 19 మందికి, మాచాపూర్‌లో 19 మందికి, మోట్లగూడెంలో 10 మందికి, ముత్తాపూర్‌లో నలుగురికి, పాపయ్యపల్లిలో ఇద్దరికి, పస్రాలో 148 మందికి, రాఘవపట్నంలో 21 మందికి, రాంనగర్‌లో 13 మందికి, రంగాపూర్‌లో ముగ్గురికి, సోమలగడ్డలో 10 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. మరో 10 దరఖాస్తులు ఆమోద ప్రక్రియలో ఉన్నాయి.ఈ సందర్భంగా నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులు తమ అభిప్రాయాలను, సంతోషాన్ని పంచుకున్నారు. గత ఏడేళ్లలో ఐదుసార్లు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, ప్రస్తుతం పింఛన్ మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని ఒక లబ్ధిదారు తెలిపారు. పింఛన్ల మంజూరు ద్వారా తమకు ఆర్థిక భరోసా లభించిందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ రవీందర్ రెడ్డి, స్థానిక సర్పం చులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వసంత రమేష్ యాదవ్ ఎన్నిక...

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17 :ఏటూరు నాగారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వసంత రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు. గత 30 సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఆయనకు రాష్ట్ర స్థాయి యూనియన్ కౌన్సిల్ సభ్యుడిగా అవకాశం దక్కడంపై ములుగు జిల్లా పాత్రికేయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



● జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం...:

ఈ సందర్భంగా వసంత రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక చేసిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా మరియు ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపులు, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ సదుపాయాల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఆయన ఎన్నికపై ఏటూరునాగారం, మంగపేట, వాజేడు మండలాలకు చెందిన పలువురు జర్నలిస్టులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17: పట్టణంలోని జె.వి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి, నిర్మాణ పనులను మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.వైకుంఠధామం అభి వృద్ధి పనులపరిశీలన ...పట్టణంలోని వైకుంఠధామం (శ్మశానవాటిక)లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ఆర్టీసీ నెలవారీ సీజన్ టికెట్లపై ప్రత్యేక రాయితీలు

◆ దూర పరిమితి లేకుండా నెలవారీ ప్రయాణ పాసులు.. పలు బస్సుల్లో రాయితీలు, అదనపు గడువు

◆ సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి డిపో పరిధిలో నెలవారీ సీజన్ టికెట్లు కలిగిన ప్రయాణికులకు పలు ప్రత్యేక రాయితీలు, అదనపు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దూర పరిమితి లేకుండా ఎంత దూరానికైనా నెలవారీ సీజన్ టికెట్లు జారీ చేస్తున్నట్లు వివరించారు.పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే వారికి ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు సీజన్ టికెట్ తీసుకున్నవారు అదనపు కాంబినేషన్ టికెట్ ద్వారా డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించవచ్చని పేర్కొన్నారు.
ఏదైనా నెలవారీ సీజన్ టికెట్ కలిగిన ప్రయాణికులు సూపర్ లగ్జరీ, ఆపై తరగతి బస్సుల్లో ప్రయాణించేటప్పుడు 10 శాతం రాయితీ పొందవచ్చన్నారు. రెండు నెలల పాస్‌పై అదనంగా ఐదు రోజులు, మూడు నెలల పాస్‌పై అదనంగా పది రోజుల ప్రయాణ గడువు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.మహిళా ప్రయాణికులు 15 రోజుల చార్జీ చెల్లించి 30 రోజుల పాటు ప్రయాణించే వెసులుబాటుతో ప్రత్యేక నెలవారీ సీజన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఏదైనా నెలవారీ సీజన్ టికెట్ కలిగిన ప్రయాణికులు ఆదివారాల్లో నగర పరిధిలో ఉచితంగా ప్రయాణించవచ్చని వివరించారు.ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ అందిస్తున్న ఈ ప్రత్యేక రాయితీలు, సదుపాయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు.

నీటిని వృథా చేయకుండా చర్యలు చేపట్టాలి



◆ మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ

జహీరాబాద్, నవంబర్ 17 ప్రజాబలం ప్రతినిధి: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్న నేపథ్యంలో నీరు, విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.
మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల కార ణంగా భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉంద న్నారు. అందువల్ల విద్యుత్తును కూడా అవసరమైన మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు గ్రామసభలు నిర్వహించి నీరు, విద్యుత్తు పొదుపు ఆవశ్య కతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమ స్యలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబ ంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మండల పరిధిలోని సర్పంచులు పాల్గొన్నారు.

ఫిల్మ్ ఉ టీవీ ప్రొడ్యూసర్,డైరెక్టర్ షరీఫ్ మహమ్మద్ కు విశిష్ట కళా సామ్రాట్ పురస్కారం....

◆ విశిష్ట కళా సామ్రాట్‌గా దూరదర్శన్ మొదటితరం న్యూస్ రీడర్,ఫిల్మ్ టీవీ ప్రొడ్యూసర్,డైరెక్టర్,నంది అవార్డు గ్రహీత

◆మహమ్మద్ షర్ఫుద్దీన్ అలియాస్ షరీఫ్ మహమ్మద్ కు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో బహుకరించారు



బంజారాహిల్స్ :నాలుగు దశాబ్దాలకు పైగా ఫిల్మ్ ఉ టీవీ రంగంలో ప్రొడ్యూసర్,డైరెక్టర్,రచయితగా, నాలుగు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా షరీఫ్ కు ఈ అవార్డును బహుకరించారు.భారత్ కల్చరల్ అకాడమీ 29వ వార్షికోత్సవం,తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం 5వ వార్షికోత్సవాన్ని పురస్కా రించుకొని సోమవారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ప్రముఖ హాస్య నటులు,మాజీ మంత్రి బాబు మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,సినీ హీరో సుమన్,మాజీ ఐఏఎస్ అధికారి పార్థసారధి, భారత్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల సురేష్కుమార్,తెలంగాణ బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ చేతుల మీదుగా షరీఫ్ మహమ్మద్ ఈ విశిష్ట కళా సామ్రాట్ పురస్కారం స్వీకరించారు .ప్రముఖ సినీ నిర్మాత రాంసత్యనారాయణ,జజతీ రియల్ ఎస్టేట్ చైర్మన్ విజయ్ కుమార్ నిర్వాహకులు హాజరయ్యారు. పాత తరం ప్రముఖ హీరో కత్తి కాంతారావు స్మారక పురస్కారం-2026ను సినీ హీరో, యాక్షన్ స్టార్ సుమన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశిష్ట కళా సామ్రాట్,విశిష్ట సేవా సామ్రాట్ పురస్కారాలను ప్రముఖులకు బహుకరించారు. విశిష్ట కళా సామ్రాట్ పురస్కారం వకుళాభరణం కృష్ణమోహన్, దూరదర్శన్ మొదటి అనౌన్సర్ విజయదుర్గ, మెట్రో ఈవెనింగ్స్ ఎడిటర్ కాళిదాస్, టీవీ నటి జ్యోతిరెడ్డి, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్,బాలల రచయిత డి.వెంకటరమణ, ఆర్జే అయుషీ సింగ్,నటుడు చిత్తరంజన్ అందుకున్నారు

చిత్తడి నేలల గుర్తింపు, సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

◆ చెరువుల హద్దులను గుర్తించి, సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలి

◆ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17కలెక్టరేట్ : మంగళవారం సమీకృత కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి చిత్తడి నేలల సర్వే ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన చెరువులకు సంబంధించిన సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా చెరువుల పరిధిని గుర్తించి, హద్దులను నిర్ధారించి సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం ఎఫ్ఆర్ఎల్, గరిష్ఠ వరద నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకొని హద్దులను నిర్ధారించాలని తెలిపారు.రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని, అవసరమైన చోట వ్యవసాయ, సంబంధిత శాఖల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిధిలోకి వచ్చే భూములను గుర్తించి ముందుగా సరిహద్దు గుర్తుల ఏర్పాటు పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని తదుపరి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.సర్వే పనుల్లో ప్రస్తుతం ఉన్న మందకొడి పురోగతిని అధిగమించి, వారం రోజుల్లో సాధ్యమైనన్ని చెరువుల సర్వేలను పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత ఈఈలు, డీఈలు, జేఈలు రెవెన్యూ సర్వేయర్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డి ఐ ఓ అప్పలనాయుడు,
ఈఈ నారాయణ, సంబంధిత శాఖల డీఈలు, ఇంజినీరింగ్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్రీడలకు హకీంపేట వేదిక



◆ డిసెంబరు 11 నుంచి 22 వరకు జాతీయ యువజన క్రీడలు

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 17: ఎనిమిదో ఖేలో ఇండియా జాతీయ యువజన క్రీడలు--2026కు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా హకీంపేట వేదిక కానుంది. తెలంగాణ ప్రభు త్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 11 నుంచి 22 వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. తెలంగాణ క్రీడా పాఠశా ల, హకీంపేటలో వెయిట్ లిఫ్టింగ్, ఫెన్సింగ్, మల్లఖంబ్ క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఖేలో ఇండియా జాతీయ యువజన క్రీడల లోగో, మస్కట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దామస్తాపూర్ గ్రామనికి 30 చేయూత పింఛన్స్ గ్రామ సర్పంచ్ సంతోషి కుమారి యాదగిరి తెలిపారు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 17(ప్రజాబలం) : మర్పల్లి మండలంవి కారా బాద్ జిల్లా: దామస్తపూర్ గ్రామానికి 30 మంది కి చేయుట పింఛన్ రావడం జరిగిందని గ్రామ సర్పంచ్ సంతోషికుమారి యాదగిరి, తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా వేచి ఉన్న ఒంటరి మహిళలకు వయోవృద్ధులకు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్స్ రావడం చాలా సంతోషంగా లబ్ధిదారులు ఆనందిస్తున్నట్టు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పార్టీ ప్రజల పార్టీ ప్రజా సంక్షేమం కోరేపార్టీ కాంగ్రెస్ పార్టీ అని గ్రామ సర్పంచ్ సంతోషి కుమారి యాదగిరి, తెలిపారుమా గ్రామాని కిఒంటరిమహిళా2వికలాంగులు3వితంతువు 25గ్రామ సర్పంచ్ సంతోషి కుమారి యాదగిరి,మాజీ సర్పంచ్ పొందురంగా రెడ్డి.వర్డ్ మెంబర్ గోపాల్. కారోబార్. మహే ందర్ పసుల సురేష్.శ్రీనివాస్ వెంకటేశం .సమ్మయ్య.లక్ష్మయ్య. కార్యక్రమంలో పాల్గొ న్నట్టు తెలిపారు

ఫైనల్స్‌పై ఐసీసీ కీలక ప్రకటన..



2035 వరకు తేదీలు ఖరారువరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) అభిమానులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక సమాచారం అందించింది. 2035 వరకు జరగనున్న ఐదు డబ్ల్యూటీసీ ఫైనల్స్ తేదీలను ప్రకటించింది. 2027 నుంచి 2035 వరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ టైటిల్ పోరు జూన్ నెలలోనే నిర్వహించనున్నారు. నవంబర్ 15న బాలిలో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశాల అనంతరం ఈ వివరాలను వెల్లడించారు. దీంతో రాబోయే తొమ్మిదేళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యంత ఆసక్తికరమైన ఫైనల్ మ్యాచ్‌లు ఎప్పుడు జరుగుతాయో స్పష్టత వచ్చింది.

2027 ఫైనల్ ఓవల్‌లో.. తేదీలు ఇవే

2027 డబ్ల్యూటీసీ ఫైనల్ జూన్ 9 నుంచి 13 వరకు ఇంగ్లండ్‌లోని లండన్ ఓవల్ మైదానంలో జరగనుంది. 2029 ఫైనల్ జూన్ 8 నుంచి 12 వరకు, 2031 ఫైనల్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు. ఈ రెండు ఫైనల్స్‌కు కూడా ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే 2029, 2031 మ్యాచ్‌లు ఏ మైదానాల్లో జరుగుతాయో ఇంకా ప్రకటించలేదు. 2027 ఫైనల్‌కు మాత్రం ఓవల్ వేదికను ఐసీసీ ఇప్పటికే ఖరారు చేసింది.

2033, 2035 ఫైనల్స్ ఎక్కడంటే?

2033 డబ్ల్యూటీసీ ఫైనల్ జూన్ 9 నుంచి 13 వరకు జరగనుంది. 2035 ఫైనల్ జూన్ 7 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఈ రెండు ఫైనల్స్‌కు ఆతిథ్యం ఇచ్చే దేశం, వేదికను మాత్రం ఐసీసీ ఇంకా ప్రకటించలేదు. ఇతర దేశాలకు కూడా ఈ ఫైనల్స్ నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరారైన సమాచారం ప్రకారం 2029, 2031 ఫైనల్స్ మాత్రమే ఇంగ్లండ్‌లో జరగనున్నాయి. 2033, 2035 తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు.

ఇప్పటివరకు మూడు డబ్ల్యూటీసీ ఫైనల్స్

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ఐసీసీ 2019లో ప్రారంభించింది. తొలి ఫైనల్ 2021లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజేతగా నిలిచింది. 2023 ఫైనల్‌లో భారత్‌ను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ గెలుచుకుంది. 2025లో జరిగిన ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటివరకు జరిగిన మూడు ఫైనల్స్‌లో మూడు వేర్వేరు జట్లు విజేతలుగా నిలిచాయి. తదుపరి ఫైనల్ 2027లో జరగనుంది.

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.

50 కోట్లకు పెరిగే అవకాశం

ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది.



: పీఎఫ్ అకౌంట్ ద్వారా రూ.కోటి సంపాదించవచ్చు.. ఇది నిజంగా సూపర్ న్యూస్.



పీఎఫ్ అకౌంట్లో మీ నగదు పొదుపు చేసుకోవడం ద్వారా రూ.కోటి వరకు సంపాదించుకోవచ్చు. దీర్ఘకాలం పాటు మీ పొదుపును కొనసాగించడం ద్వారా ఎలాంటి రిస్క్ లేకుండా భారీగా ఆదాయం పొందే సౌకర్యం ఉంది. అయితే ఎక్కువకాలం పాటు మీరు నిధులను అలాగే ఉంచుకోవాలి. దాని ద్వారా వచ్చే వడ్డీతో మీ ఆదాయం రెట్టింపు అవుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో పోలిస్తే పీఎఫ్ వడ్డీ రేట్లు ప్రస్తుతం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతం వద్ద కొనసాగుతుంది. భవిష్యత్తులో వడ్డీని కేంద్రం పెంచితే మరింత ఆదాయం రావొచ్చు. మీరు మధ్యలో నిధులను విత్ డ్రా చేసుకోకుండా సుదీర్ఘకాలం పాటు కొనసాగిస్తే కోటీశ్వరులు అవ్వొచ్చు.ఎన్నేళ్లు పెట్టుబడి పెట్టాలి..?ఈపీఎఫ్‌లో ప్రతీనెలా రూ.10 వేలు పెట్టుబడి పెట్టడం ద్వారా 24 నుంచి 25 ఏళ్లల్లో రూ.కోటి వరకు సంపాదించే మార్గం ఉంది. పీఎఫ్‌కు అదనంగా స్వచ్ఛంధ ప్రావిడెంట్ ఫండ్(వూఫీ) అనేది ఉద్యోగులకు అందుబాటులో ఉంటుంది. పీఎఫ్ కాంట్రిబ్యూషన్లతో సంబంధం లేకుండా ఈ స్కీములో మీరు అదనంగా డబ్బులను పొదుపు చేయవచ్చు. ప్రతీనెలా ఇందులో అదనంగా రూ.6 వేలు పెట్టుబడి పెట్టాలి. మీ బేసిక్ శాలరీ, డీఏలో 100 శాతం వరకు వీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇందులోని డబ్బులకు కూడా 8.25 శాతం వడ్డీ లభిస్తుంది. ఈపీఎఫ్ డబ్బులు, ఈ డబ్బులు మొత్తం కలిపితే 25 ఏళ్లకు రూ.కోటికిపైగా పంపాదించుకునే మార్గం ఉంది. అసలు మొత్తం, వడ్డీ, చక్రవడ్డీ మొత్తం కలిపి మీకు కోటికిపైగా ఆదాయం వస్తుంది.ఈ పనులు చేస్తే కుదరదు

అయితే మీరు కెరీర్‌లో గ్యాప్ తీసుకోవడం, ఉద్యోగం మానేయడం వల్ల ఈపీఎఫ్, వీపీఎఫ్ ద్వారా రూ.కోటి సంపాదించుకోవడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని ముందుగా గుర్తుంచుకోవాలి. మీరు ఉద్యోగంలో గ్యాప్ తీసుకోవడం వల్ల పీఎఫ్, వీపీఎఫ్ ఫండ్ తగ్గుతుంది. దీని వల్ల వడ్డీ, చక్రవడ్డీ ద్వారా వచ్చే ఆదాయం కూడా పడిపోతుంది. కెరీర్‌లో ఎలాంటి గ్యాప్ తీసుకోకుండా ప్రతీ నెలా నిధులు ఇన్వెస్ట్ చేస్తే లాభం ఉంటుంది.వీపీఎఫ్ అంటే ఏంటి..?వీపీఎఫ్ అనేది ఉద్యోగులు స్వచ్ఛంధంగా పొదుపు చేసుకునే ఆప్షన్. ఇందులో ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మాత్రమే ఉంటుంది. యాజమాన్యం నుంచి ఎలాంటి అనేది ఉండదు. ఈ పెట్టుబడులకు ఐదేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. ఐదేళ్ల పాటు ఇన్వెస్ట్ చేస్తే ట్యాక్స్ మినహాయింపులు, రిటైర్మెంట్ లేదా రాజీమానా చేసినప్పుడు పూర్తిగా నిధులు విత్ డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇందులోని పెట్టుబడుల కు రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపులు ఉంటాయి. రూ.2.5 లక్షలకు మించకుండా చేసే కాంట్రిబ్యూషన్లు పన్ను పరిధిలోకి రావు. కాంట్రిబ్యూషన్లు మాత్రమే పన్ను పరిధిలోకి వస్తాయి. పీఎఫ్ ద్వారా అధిక ఆదాయం పొందాలనుంటే బెస్ట్ ఆప్షన్ వీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేయడమేని చెప్పవచ్చు.

రూ.1 లక్షను రూ.6.5 లక్షలు చేసిన షేర్.. 2026లో ఏకంగా 500 శాతానికిపైగా రాబడి!



: స్టాక్ మార్కెట్‌లో కొన్ని షేర్లు ఇన్వెస్టర్లకు ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తుంటాయి. అలాంటి షేర్లలో ఒకటిగా ప్రస్తుతం రాజ్వి లాజిట్రేడ్ లిమిటెడ్ (=ఖుయజఆ వాశీస్త్రఠతీఖువ హ్ఃస) నిలిచింది. ఈ కంపెనీ షేర్లు 2026లో భారీగా పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్‌గా వార్తల్లో నిలిచాయి. ఏడాది ప్రారంభంలో ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి కొనసాగించిన వారికి కొన్ని నెలల్లోనే ఆ పెట్టుబడి విలువ రూ.6 లక్షలకు పైగా చేరినట్లు నివేదికలు వెల్లడించాయి.

రూ.13 నుంచి రూ.83కు పెరిగిన షేర్ ధర:

2026 ప్రారంభంలో రాజ్వి లాజిట్రేడ్ షేర్ ధర సుమారు రూ.13 స్థాయిలో ఉండేది. నవంబర్ 9, 2026 నాటికి ఈ షేర్ ధర రూ.82.92 నుంచి రూ.83 స్థాయికి చేరింది. ఈ పెరుగుదలతో ఏడాది ప్రారంభం నుంచి సుమారు 535--566 శాతం వరకు రాబడిని అందించినట్లు వేర్వేరు మార్కెట్ నివేదికలు పేర్కొన్నాయి.రూ.1 లక్ష పెట్టుబడి రూ.6.35 లక్షలుగా

ఈ షేర్‌లో ఏడాది ప్రారంభంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ వద్ద అప్పట్లో సుమారు 7,657 షేర్లు ఉండేవి (రూ.13.06 ధరను పరిగణనలోకి తీసుకుంటే). నవంబర్ 9 నాటి రూ.82.92 ధర ప్రకారం వాటి విలువ సుమారు రూ.6.35 లక్షలకు చేరేది. అంటే పెట్టిన పెట్టుబడిపై సుమారు రూ.5.35 లక్షల లాభం వచ్చినట్లు లెక్క. అయితే ఇది గత ధరల ఆధారంగా వేసిన అంచనా మాత్రమే. బ్రోకరేజ్ ఛార్జీలు, పన్నులు, కొనుగోలు-అమ్మకం ధరల వ్యత్యాసం ఇందులో లెక్కించలేదు.

అసలు ఏం చేస్తుంది ఈ కంపెనీ?

రాజ్వి లాజిట్రేడ్ ఒక లిస్టెడ్ లాజిస్టిక్స్ కంపెనీ. రవాణా, షిప్పింగ్, కార్గో హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్ వంటి సేవలతో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని గాంధీధామ్ కేంద్రంగా కంపెనీకి కార్యకలాపాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

కంపెనీ ఆర్థిక ఫలితాల్లోనూ వృద్ధి

2026 సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 36 శాతం పెరిగినట్లు. నికర లాభం రూ.13.26 లక్షల నుంచి రూ.53.91 లక్షలకు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. అలాగే కంపెనీ అప్పులు లేదా బాధ్యతలు మార్చి నెలలోని రూ.15.69 కోట్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి రూ.9.50 కోట్లకు తగ్గినట్లు తెలిపింది.

డీమార్ట్‌లో ఇలా చేస్తే తక్కువ ధరకే సరుకులు.. ఈ టాప్ సీక్రెట్ చాలామందికి తెలియదు..



సామాన్యుడి షాపింగ్‌కు వన్ అండ్ ఓన్లీ డెస్టినేషన్ డీమార్ట్. అతి తక్కువ ధరకే ఇంట్లోకి కావాల్సిన వస్తువులన్నీ తెచ్చుకునేందుకు ఇక్కడికి సామాన్య ప్రజలు వెళుంటారు. ఒకేసారి నెలకు సరిపోయేంత కిరాణా సరుకులన్నీ తెచ్చేసుకుంటారు. దీని వల్ల ప్రతీసారి షాప్‌కు వెళ్లాల్సిన పని ఉండదు. ఇంట్లోనే అన్నీ అందుబాటులో ఉండటం వల్ల పని సులువవుతుంది. డీమార్ట్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని స్మార్ట్ టిప్స్ పాటించడం వల్ల మీ బిల్లు మరింత తగ్గించుకోవచ్చు. ఆఫర్ల మోజులో పడకుండా నిజంగా తక్కువ ధరకే వచ్చే వస్తువులు, సరైన పరిమాణంలో కొనుగోలు చేయడం వల్ల భారీగా డబ్బులు ఆదా చేసుకోవచ్చు.ఈ స్మార్ట్ టిప్స్ ఫాలో అవ్వండిడీమార్ట్‌కు వెళ్లినప్పుడు చాలా మంది ఆఫర్లను చూసి తక్కువ ధరకు వస్తున్నాయనే ఉద్దేశంతో అనవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. దీనికి దూరంగా ఉండేందుకు మీరు డీమార్ట్‌కు వెళ్లేముందు మీ ఇంట్లో ఏయే వస్తువులు ఉన్నాయి..? ఏయే సరుకులు కొనాలి? అనే తెలుసుకోవడం ముఖ్యం. అలాగే బియ్యం, పంచదార, గోధుమపిండి, వంటనూనె, ఇతర పప్పు ధాన్యాలు వంటివి ఎంత పరిమాణంలో నిల్వ ఉన్నాయనేది చెక్ చేసుకోండి. ఒక పేపర్‌లో ఇవన్నీ రాసుకుని ఇంకెత కొనాలనేది అంచనా వేసుకోండి. దీని వల్ల అవసరం లేని వృక్తులను కొనుగోలు చేసే అవకాశం ఉండకపోవడం వల్ల డబ్బులు ఎక్కువ మిగులుతాయి. పప్పులు, బియ్యం లాంటి బల్క్‌గా కొనుగోలు చేసేటప్పుడు వాటిపై ఉండే ఆఫర్లను చూడండి. పెద్ద ప్యాకేట్లపై ఎక్కువ ఆఫర్ వస్తుందా.. లేదా కిలో, 5 కిలోల లాంటి చిన్న ప్యాకెట్లపై ఎక్కువ ఆఫర్ ఉందా అనేది చెక్ చేసుకుని కొనండి. ఉదాహరణకు కిలో ప్యాకెట్ రూ.100గా ఉండి రెండు కిలోల ప్యాకెట్ రూ180కి లభిస్తున్న వాటిని ఎంచుకోండి.కాంబో ఆఫర్లలో కొంటున్నారా..? టూత్ పేస్ట్, షాంపూలు, సబ్బులు, ఇతర క్లీనింగ్, పర్సనల్ కేర్ వస్తువులపై కాంబో ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇలాంటి వాటిని కొనేముందు అవి ఇంట్లో అందరికీ ఉపయోపడతాయా.. లేదా అనేది చూడండి. వాటిపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీని కూడా చూడండి. ఇంట్లోకి తరచూ ఉపయోగించే డిష్ వాష్ లిక్విడ్, వాషింగ్ పౌడర్, టాయిలెట్ క్లీనర్ లాంటివి కొనుగోలు చేస్తుంటే.. 100 మిల్లీలీటర్లకు ఎంత ధర పడుతుందనేది లెక్క వేసుకోండి. బిస్కెట్లు, చిప్స్, కూల్ డ్రింక్స్



తెల్లవారితే పెళ్లి.. ఆ యంగ్ హీరో సినిమాలో స్పెషల్ సాంగ్ చేశా..

ఒకప్పటి స్టార్ హీరోయిన్‌గా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించి, ప్రస్తుతం పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోల్స్‌తో తన హవాను కొనసాగిస్తున్న సీనియర్ నటి రమ్యకృష్ణ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ముఖ్యంగా 'బాహుబలి' సినిమాలో శివగామి పాత్రలో ఆమె నటన భారతీయ సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. అయితే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో రమ్యకృష్ణ తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సందర్భంగా 'బాహుబలి' సినిమాను తాను మొదట రిజెక్ట్ చేశానని, అలాగే తనకు స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా ఇష్టమని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. 'బాహుబలి' అవకాశం వచ్చినప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ రమ్యకృష్ణ ఆసక్తికర విషయాలు చెప్పారు. "ఆ సమయంలో నేను సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చి, నిర్మాతగా సీరియల్స్ చేస్తూ ఫుల్ వర్క్ స్ట్రెస్‌లో ఉన్నాను. మా అబ్బాయికి అప్పుడు ఆరేళ్లని అన్నారు. సందర్భంగా 'బాహుబలి' సినిమాను తాను మొదట రిజెక్ట్ చేశానని, అలాగే తనకు స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా ఇష్టమని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. 'బాహుబలి' అవకాశం వచ్చినప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ రమ్యకృష్ణ ఆసక్తికర విషయాలు చెప్పారు. "ఆ సమయంలో నేను సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చి, నిర్మాతగా సీరియల్స్ చేస్తూ ఫుల్ వర్క్ స్ట్రెస్‌లో ఉన్నాను. మా అబ్బాయికి అప్పుడు ఆరేళ్లని అన్నారు.అలాంటి బిజీ సమయంలో నిర్మాత శోభు యార్లగడ్డ గారు కాల్ చేసి 40 రోజుల డేట్స్ కావాలని అడిగారు. అంత సమయం అడ్జస్ట్ చేయడం కష్టమని నేను వెంటనే నో చెప్పి ఫోన్ పెట్టేశాను. కానీ అది భారీ బడ్జెట్ సినిమా అని నాన్నగారు చెప్పడంతో పాటు, శోభు గారు మళ్లీ కాల్ చేసి ఒక్కసారి కథ వినమని కోరారు. ఆ తర్వాత రాజమౌళి గారు నేరేషన్ ఇచ్చాక నాకు పాత్ర బాగా నచ్చింది. మొదట హీరోయిన్ నుంచి మదర్ రోల్ చేయాలా అని కాస్త ఆలోచించినా, కథ నచ్చడంతో ఒప్పుకున్నాను అని రమ్యకృష్ణ వివరించారు.అలాంటి బిజీ సమయంలో నిర్మాత శోభు యార్లగడ్డ గారు కాల్ చేసి 40 రోజుల డేట్స్ కావాలని అడిగారు. అంత సమయం అడ్జస్ట్ చేయడం కష్టమని నేను వెంటనే నో చెప్పి ఫోన్ పెట్టేశాను. కానీ అది భారీ బడ్జెట్ సినిమా అని నాన్నగారు చెప్పడంతో పాటు, శోభు గారు మళ్లీ కాల్ చేసి ఒక్కసారి కథ వినమని కోరారు. ఆ తర్వాత రాజమౌళి గారు నేరేషన్ ఇచ్చాక నాకు పాత్ర బాగా నచ్చింది. మొదట హీరోయిన్ నుంచి మదర్ రోల్ చేయాలా అని కాస్త ఆలోచించినా, కథ నచ్చడంతో ఒప్పుకున్నాను అని రమ్యకృష్ణ వివరించారు.



తేజా సజ్జా కాబోయే భార్య ఎవరో తెలుసా.

బాలనటుడిగా సినీ ప్రయాణాన్ని ప్రారంభించి.. ఇప్పుడు పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు తేజా సజ్జా. 'హనుమాన్' సినిమాతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువైన ఈ యంగ్ హీరో.. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. సినిమాలతో పాటు బుల్లితెరపై రియాలిటీ షో హోస్ట్‌గా కూడా తనదైన శైలిలో అలరిస్తున్నాడు. అయితే తాజాగా తేజా సజ్జా తన జీవితంలో మరో కీలక అడుగు వేశాడు. నిశ్చితార్థం చేసుకుని అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సోమవారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక ఘనంగా జరిగినట్లు తెలుస్తోంది. ఈ శుభకార్యానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం తేజా సజ్జా ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన కాబోయే భార్య ఎవరు? ఆమె బ్యాక్‌గ్రౌండ్ ఏంటి? పెళ్లి ఎప్పుడు జరగనుంది? అనే విషయాలపై నెటిజన్లు ఆసక్తి చూపిస్తున్నారు.తేజా సజ్జా నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి పేరు మౌర్య. ఆమెకు తెలుగు సినిమా పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన మౌర్య అమెరికాలో పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడే తన తండ్రికి చెందిన టెక్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. తేజా సజ్జా, మౌర్య పరిచయం ఎలా ఏర్పడింది? వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందా? లేక కుటుంబ సభ్యులు చూసి పెళ్లి సంబంధం కుదిర్చారా? అనే విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హీనెక్ట్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాడు. 'మిరాయ్'తో పాటు 'జాంబీ రెడ్డి' సీక్వెల్‌కు సంబంధించిన వార్తలు ఆసక్తిని పెంచుతున్నాయి. ఇలా ఒకవైపు సినిమాలు, మరోవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం.. రెండింటితోనూ తేజా సజ్జా వార్తల్లో నిలుస్తున్నాడు.

ఇండస్ట్రీలో ఆ హీరోనే నా బెస్ట్ ఫ్రెండ్.



తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మమతా మోహన్‌దాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నటిగా, గాయనిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆమె.. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినప్పటికీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. వ్యక్తిగత జీవితంలో క్యాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన మమత.. ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీగా ఉంటున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో తనకున్న స్నేహం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు.జూనియర్ ఎన్టీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని మమతా మోహన్‌దాస్ తెలిపారు. ఆయనలో ఉండే ఉత్సాహం, సానుకూల దృక్పథం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఎన్టీఆర్‌ను కేవలం స్టార్ హీరోగా మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తిగా చూస్తానని వెల్లడించారు. తన వ్యక్తిగత విషయాలను సైతం ఆయనతో స్వేచ్ఛగా పంచుకోగలనని పేర్కొన్నారు. తమ ఇద్దరి మధ్య స్నేహం బలపడటానికి సంగీతం కూడా ఒక ముఖ్యమైన కారణమని మమత తెలిపారు. ఇద్దరికీ మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టమని, ఆ అభిరుచే తమ మధ్య ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరిచిందని చెప్పారు.జూనియర్ ఎన్టీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని మమతా మోహన్‌దాస్ తెలిపారు. ఆయనలో ఉండే ఉత్సాహం, సానుకూల దృక్పథం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఎన్టీఆర్‌ను కేవలం స్టార్ హీరోగా మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తిగా చూస్తానని వెల్లడించారు. తన వ్యక్తిగత విషయాలను సైతం ఆయనతో స్వేచ్ఛగా పంచుకోగలనని పేర్కొన్నారు. తమ ఇద్దరి మధ్య స్నేహం బలపడటానికి సంగీతం కూడా ఒక ముఖ్యమైన కారణమని మమత తెలిపారు. ఇద్దరికీ మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టమని, ఆ అభిరుచే తమ మధ్య ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరిచిందని చెప్పారు.ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య స్నేహం అలాగే కొనసాగుతోందని వెల్లడించారు. ఇప్పటికీ ఎదురుపడినప్పుడు 'యో! వాట్స్ అప్' అంటూ ఎంతో సరదాగా పలకరించుకుంటామని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ మమత ఓ ఆసక్తికర సంఘటనను పంచుకున్నారు. తాను అమెరికాలో ఉన్న సమయంలో ఒకరోజు తారక్ నుంచి అనుకోకుండా ఫోన్ కాల్ వచ్చిందని చెప్పారు. ఎందుకు ఫోన్ చేశారని అడిగితే.. ప్రత్యేకంగా ఏమీ లేదని, సరదాగా కాల్ చేశానని ఎన్టీఆర్ చెప్పినట్లు వెల్లడించారు.



హీరో ధనుష్‌కు క్షమాపణలు చెప్పిన రేణూ దేశాయ్.

నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా, కాస్ట్యూమ్ డిజైనర్ గా.. ఇలా సినిమా ఇండస్ట్రీకి సంబంధించి విభిన్న రంగాల్లో సత్తా చాటారు రేణూదేశాయ్. కెరీర్ ప్రారంభంలో బద్రి, జానీ వంటి సినిమాల్లో హీరోయిన్ గా నటించిన ఆమె పెళ్లి, పిల్లల తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమయ్యారు. అయితే ఇప్పుడు పిల్లలు పెద్ద వారు కావడంతో మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు. అలా మూడేళ్ల క్రితం సుమారు మూడేళ్ల క్రితం అంటే 2023లో టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చారు నటి రేణుదేశాయ్. రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో హేమలతా లవణం అనే పాత్రలో అనే సామాజిక సంస్కర్త పాత్రలోనటించారు. ఈ మూవీలో రేణూ దేశాయ్ పాత్రకు మంచి పేరు వచ్చింది. దీంతో రేణూ దేశాయ్ నటిగా బిజీ అవుతుందుకున్నారు. మళ్లీ వరుసగా సినిమాలు చేస్తుందనుకున్నారు. అయితే అదేమీ జరగలేదు. అయితే లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ బిగ్ స్క్రీన్ పై కనిపించనున్నారు రేణూ దేశాయ్. ధనుష్ హీరోగా తెరకెక్కిన ఓం చాప్టర్ 1 సినిమాలో ఆమె కీలక పాత్ర పోషిస్తోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మలయాళం మెగాస్టార్ మమ్ముట్టి మరో కీలక పాత్ర పోషించారు. అలాగే శ్రీలీల, సాయి పల్లవి కథానాయికలుగా చేశారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 16) హైదరాబాద్ వేదికగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో ధనుష్, మమ్ముట్టితో సహా చిత్ర బృందమంతా హాజరయ్యారు. అలాగే నటి రేణూ దేశాయ్ తన కూతురు ఆద్యతో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె మొదట హీరో ధనుష్ కు క్షమాపణలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది.'ధనుష్ సర్ నాకు తమిళం సరిగా మాట్లాడటం రాదు.. షూటింగ్ సమయంలో నా తమిళ తప్పులను చాలా ఓపికగా భరించినందుకు మీకు ధన్యవాదాలు అదేవిధంగా కొన్నిసార్లు ఈమె ఎందుకు తమిళం సరిగా మాట్లాడలేక పోతుందని అనిపించి ఉండవచ్చు. అందుకు నన్ను క్షమించండి' అంటూ క్షమాపణలు చెప్పారు. ఇలా తమిళం సరిగా మాట్లాడలేక ఇబ్బంది పెట్టడంతోనే హీరో ధనుష్ కు క్షమాపణలు చెప్పారు రేణూ దేశాయ్. తమిళంలో డైలాగ్స్ చెప్పేటప్పుడు తాను చేసిన పొరపాట్లను ధనుష్ ఎంతో సహనంతో అర్థం చేసుకుని సహకరించారని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



కమల్‌హాసన్ కొత్త సినిమాకు వివాదాల సెగ.. 'సండియర్' పేరుపై రచ్చ!

సండియర్... ఈఒక్క పదం చుట్టూ రాజకీయంగా, సామాజికంగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది తమిళనాట. నవంబర్ 7న తన పుట్టినరోజు సందర్భంగా కమల్‌హాసన్ కొత్త సినిమా టైటిల్‌ను ప్రకటించాడు. సండియర్ పేరు వినపడగానే కొన్ని పార్టీలు నొసలు ముడివేశాయి.. మరికొందరు రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి అప్పట్లో జరిగిన వివాదాన్ని గుర్తు చేసుకున్నారు. మరికొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. ఇంకొందరు కమల్‌హాసన్‌పై విమర్శలబాణాలు ఎక్కుపెట్టారు. పాత గాయాలను మళ్లీ కెలికేలా టైటిల్ ఉందంటూ తమిళనాడులోని పుదియ తమిళగం అనే పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సినిమా పేరు మార్చకపోతే దక్షిణ తమిళనాడులో ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.అంతేకాదు సినిమా టీజర్ కూడా హింసను ప్రేరేపించేలా డిజైన్ చేశారని, ప్రతీకారం రక్తపాతంతోనే తీరుతుంది..అంటూ రెచ్చగొట్టే డైలాగ్స్ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా సామాజికంగా విద్వేషాలను రెచ్చగొట్టే సినిమానే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

సండియర్ టైటిల్ వివాదం..ఇప్పుడే కొత్తగా పుట్టింది కాదు. చాలా ఓల్డ్‌ది. 2003లోనే కమల్‌హాసన్ 'సండియర్' పేరుతో సినిమా చేయాలనుకున్నాడు. అప్పట్లోనే పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పదం ఆధిపత్య సామాజికవర్గాలను గొప్పగా చూపించడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో కత్తుల సంస్కృతిని పెంచే ప్రమాదం ఉందని ఆరోపించింది. ఈవివాదంతో అప్పట్లో సండియర్ షూటింగ్ ఆగిపోయింది. కమల్‌హాసన్ అప్పటి ముఖ్యమంత్రి జయలలితను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు. టైటిల్ మార్చాలని ప్రభుత్వంవైపు నుంచి కూడా ఒత్తిడి వచ్చింది. చివరకు వెనక్కి తగ్గి సినిమా పేరును విరుమాండి'గా మార్చి రిలీజ్ చేశారు కమల్‌హాసన్. అలా అప్పట్లో ముగిసిన వివాదం.. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్‌తో కొత్త సినిమా ప్రకటన రావడంతో మళ్లీ తిరిగి మొదలైంది.

'సండియర్' అంటే మొండితనం, దూకుడు, ఆధిపత్య ధోరణి కలిగిన వ్యక్తి, రౌడీ అనే అర్థాలు వస్తాయి. అయితే దక్షిణ తమిళనాడులో ఈ పదానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉందని పుదియ తమిళగం పార్టీ చెబుతోంది."2003లో సండియర్ పేరుతోనే కమల్‌హాసన్ సినిమా తీసేందుకు ప్రయత్నించి వెనక్కి తగ్గారు. ఇప్పుడు అదే పేరుతో, చేతిలో కత్తి.. రక్తం కారుతున్న దృశ్యాలతో పాటు.. ప్రతీకారానికి ప్రతీకారమే సమాధానం అంటూ ప్రచార చిత్రాలను విడుదలే చేశారు. ఇది దక్షిణ తమిళనాడులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మామూలుగా నటుడిగా సినిమా తీస్తే సరే. ఆయన ఇప్పుడు ఒక ప్రజాప్రతినిధి, ఒక రాజ్యసభ ఎంపీ. అలాంటి వ్యక్తి ఇలాంటి సినిమాలు తీయకూడదు" అని పుదియ తమిళగం పార్టీ బాబు

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లతో ఆర్థిక భరోసా
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంత్రి దనసరి అనసూయ సీతక్క







ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17తాడ్వాయి :మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, నేత కార్మికులతో పాటు వివిధ వర్గాలకు చెందిన అర్హులకు నూతన చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా అర్హత కలిగిన ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 లక్షల మందికి పైగా మహిళలకు నూతన పింఛన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రక్త మార్పిడి అవసరమయ్యే తలసేమియా బాధితులకు గతంలో పింఛన్ల సదుపాయం లేదని, ప్రస్తుతం వారికి కూడా నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన వృద్ధులకు కూడా పింఛన్లు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు చేపడతామన్నారు.తాడ్వాయి, కన్నాయిగూడెం, గంగారం వంటి మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాల సమస్యలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే వేలాది కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అందించామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 5 వేల ఇండ్లు మంజూరు చేశామని, మరో 3 వేల ఇండ్ల మంజూరుకు చర్యలు కొన సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉండి ఇప్పటికీ ఇల్లు, పింఛన్, రేషన్ కార్డు అందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

● 18 గ్రామ పంచాయతీల్లో 306 నూతన చేయూత పింఛన్లు

తాడ్వాయి మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో మొత్తం 306 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. గ్రామ పంచాయతీల వారీగా అంకంపల్లిలో 6 మందికి, బండాలలో 18 మందికి, బయ్యక్కపేటలో 13 మందికి, బీరెల్లిలో 16 మందికి, దామెరవాయిలో 8 మందికి, గంగారంలో 15 మందికి, కల్వపల్లిలో 24 మందికి, కామారంలో ముగ్గురికి, కాటాపురంలో 42 మందికి, లింగాలలో 22 మందికి, మేడారంలో 29 మందికి, నార్లాపూర్‌లో 37 మందికి, నర్సాపూర్ (పి.ఏ.)లో 11 మందికి, ఊరట్టంలో 12 మందికి, పాంపాపూర్‌లో ముగ్గురికి, రంగాపురం (పి.ఏ.)లో 14 మందికి, తాడ్వాయిలో 22 మందికి, వెంగళాపురంలో 11 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి.

● రూ.17 లక్షలతో విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయానికి శంకుస్థాపన

అంతకుముందు తాడ్వాయి మండల కేంద్రంలో రూ.17 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ భవనానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు అవసరమైన కార్యాలయ వసతులను కల్పించడంలో భాగంగా తాడ్వాయిలో రూ.17 లక్షలతో నూతన విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన కార్యాలయం అందుబాటులోకి వస్తే విద్యుత్ సరఫరాపై అధికారుల పర్యవేక్షణ మరింత మెరుగుపడుతుందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ములుగు జిల్లాలో సుమారు 20 విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించుకున్నామని, ఇందులో ములుగు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 14 ఉపకేంద్రాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో రూ.3.19 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఉపకేంద్రం ద్వారా చల్వాయి, మాచాపూర్, బుస్సాపూర్ గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. అదేవిధంగా ఏటూరునాగారంలో నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.తాడ్వాయి మండలం లింగాల ప్రాంతంలో నూతన విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న ప్రాంతాలు, ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్లను సురక్షిత ప్రాంతాలకు మార్చేందుకు రూ.3 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల వారీగా విద్యుత్ సరఫరా పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. విద్యుత్ అంతరాయాలు, ట్రిప్పింగ్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తుతున్నాయో గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ సరఫరా వివరాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని, ఏఈలు రైతులు, గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. తాడ్వాయి విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రాబోయే మినీ మేడారం జాతరను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం ప్రాంతానికి భక్తుల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షలు నిర్వహించి అవసరమైన పనులను ముందుగానే పూర్తి చేయాలని మంత్రి సీతక్క సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ భిక్షపతి, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇందిరమ్మ జీవిత బీమా

- రూ.5 లక్షల బీమా భరోసా
- 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలు
- కొత్తగా 4.63 లక్షల మందికి చేయూత పింఛన్లు
- చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి








మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 17: రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టిందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఈ నెల 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. 18 నుంచి 59 ఏళ్ల వయసున్న కుటుంబ యజమానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నట్లు తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గంలో రెండో రోజు పర్యటనలో భాగంగా అత్తివెల్లిలోని జీఎన్ఆర్ కన్వెన్షన్‌లో కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం తూముకుంట ఇందిరమ్మ ఇళ్ల పరిసరాల్లో రూ.5 కోట్లతో నిర్మించనున్న వ్యర్థ జలాలు, వర్షపు నీటి కాల్వల పనులకు శంకుస్థాపన చేశారు. దమ్మాయిగూడ ఆర్జీకే కాలనీలోనూ మరో రూ.5 కోట్ల నిధులతో చేపట్టనున్న కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 4.63 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేశామని, ఇందుకోసం ప్రతినెలా రూ.114 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో 25,553 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. మేడ్చల్ నియోజకవర్గంలో 6,681, ఉప్పల్‌లో 4,278, మల్కాజిగిరిలో 2,705, కుత్బుల్లాపూర్‌లో 6,685, కూకట్‌పల్లిలో 5,203 మందికి పింఛన్లు అందనున్నాయని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, రూ.500కే వంట గ్యాస్ వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రతి నిరుపేద కుటుంబ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసే సేవ, సంక్షేమమే చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించాలని కోరారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రతిపక్షాలను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు.

కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. శాఖల మధ్య సమన్వయం ఉంటే సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థంగా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ నియోజకవర్గం నవంబర్ 17(ప్రజాబలం) : మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా:వికారాబాద్ నియోజకవర్గ ంలోని మర్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే శ్రీ గడ్డం ప్రసాద్ కు మార్ పాల్గొని లబ్ధిదారులకు 705మంజూరు పత్రాలను అందజేశారుఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ ఏతీవజుుత్ప్రశేటఅఎఱుశ్రీ గారి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు

వికారాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.1,000 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించి వికారాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 19 నా సిద్దిపేటలో జరగబోయే మీటింగ్లో ఇందిరమ్మ జీవిత బీమా 5 లక్షల రూపాయలు ఏ కులానికో ఏ మతానికో ఏ వర్గానికి కాకుండా తెలంగాణ ప్రజలందరికీ వర్తించేలా కృషి చేస్తున్నారు మన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి అని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి , రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి,తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి ,ఎంపీడీవో శాంతమ్మ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ , స్థానిక సర్పంచ్ మధు గు రామేశ్వర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రఫీ,విధ గ్రామాల సర్పంచులు పెద్ద లుప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు.

టిబి (క్షయ)ను జయిద్దాం ప్రొఫెసర్ లిల్లీ మేరి

హైదరాబాద్ నవంబర్ 17: ఏ జాతికైనా వ్యవస్థ కైనా జనారోగ్యమే మహాభాగ్యమని, ఎటువంటి లోటు పాట్లుతో సామాజిక స్వస్థతకు తూట్లు పడిన దేశ ఆర్థిక రంగానికి ఒడిదుడుకులు తద్యమని, ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న అంటూ వ్యాధులలో నిశ్శబ్ద హంతకి క్షయ అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.క్షయ వ్యాధి నివారణకు సరైన సమయంలో మందులు వాడటం ఒకటే మార్గం. ప్రపంచవ్యాప్తంగా క్షయను నిర్మూలించాలంటూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. లక్షలాది తోడేయడమే కాదు,, అసంఖ్యాక కుటుంబాలు వెన్ను విరిచి, మనుగడను గుల్ల బార్చి ఎందరో బాల బాలికలని అనాధలుగా మారుస్తున్న క్షయ వ్యాధి పర్యవసానాల్ని ప్రభుత్వం ఒక్కటే నియంత్రించగల అవకాశం లేదు. ప్రజా వైద్య సేవారంగాన టిబి గుర్తింపు, చికిత్స కోసం సకల సదుపాయాలు ఉన్నాయంటున్నా ఎంతకీ ఆగని మానవ మహా విషాదం దేశవ్యాప్తంగా క్షయ వ్యతిరేక పోరు సత్వరమే ఏకధాటిపైకి రావలసిన ఆవ శ్యకత ఎంతో ఉంది. భారత్, చైనా, దక్షిణాఫ్రికా, నైజీరియా, జింబాబ్వే ఇథియోపియా సహా 30 దేశాలలో క్షయ వ్యాధి అధికంగా ఉంది అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.



● టిబి (క్షయ) సమస్య - తీవ్రత

కేంద్ర గణాంకాల ప్రకారం భారత్ సహా 30 దేశాలలో వ్యాధి తీవ్రత అధికం గా ఉంది. ప్రపంచవ్యాప్త బాధితులలో 29 శాతం మంది భారతదేశము లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు నిరుపేదలే. దేశంలో ఏటా లక్షకు పైగా కొత్త కేసులు అధికారికంగా గుర్తింపునకు నోచుకోవటం లేదు.

● టిబి (క్షయ) అంటే...?

టిబి (క్షయ) వ్యాధి మైకో బ్యాక్టీరియశీ ట్యూబర్ క్యూలోసిస్ అనే క్రిమి వలన వచ్చే అంటు వ్యాధి. క్షయ చాలా సులభముగా వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన అంటూ వ్యాధి. ఈ టిబి (క్షయ) క్రిములు ముఖ్యముగా ఊపిరితిత్తులకు సోకి శ్వాసకోస టిబి (క్షయ) వ్యాధిని (పల్మనరీ టిబి) కలిగిస్తాయి. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా సోకవచ్చు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

● ఎలా వ్యాపిస్తుంది?

టిబి (క్షయ) క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. మైకో బ్యాక్టీరియశీ ట్యూబర్ క్యూలోసిస్ క్రిమి టిబి జబ్బు ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తులలో నుండి వచ్చే కఫము ద్వారా గాలిలోకి చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చితే గాలితో పాటు కలసి అతను ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. జబ్బు ఉన్న వ్యక్తి ఒక్కసారి దగ్గి కఫము ఊస్తే వేలాది క్రిములు వెలుపలకి వస్తాయి. టిబి జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి దగ్గుతో పాటు రోజు కఫం వస్తుంటే, ఎన్ని కోట్ల క్రిములు వెలుపలకు వస్తున్నాయో, అది ఎంతోమందికి హానికరం. ఒక రోగి కఫములో టిబి క్రిములు ఉంటే అతను సంవత్సరములో మరో 15 మందికి ఈ వ్యాధిని అంటించే అవకాశాలు ఉన్నాయి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.వ్యాధి లక్షణాలుమూడు వారాలకు మించి కఫముతో కూడిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి తగ్గటం, చాతిలో నొప్పి, బరువు తగ్గటం, కఫములో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే అందుబాటులోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి, క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి. ఈ లక్షణాలు కలిగి ఉన్న వారు ఇతరులకు దగ్గర ఉండి దగ్గకూడదు. దగ్గును ఇతరులకు శోకకుండా జాగ్రత్త పడాలి. మాస్కులను వాడాలని, డాక్టర్ ను సంప్రదించాలని ఆచార్యులు లిల్లీ మేరి కోరారు.

● టిబి (క్షయ)ని అరికట్టవచ్చు

సకాలంలో వైద్యం తీసుకోవడంతో పాటు కోర్సులు సక్రమంగా పాటిస్తేనే టిబి (క్షయ)వ్యాధిని అరికట్టవచ్చు అని, అందుకు ఐదు ప్రధాన అంశాలను రోగులకు వివరిస్తున్నారు. (1) రెండు వారాలకు మించి దగ్గు ఉన్నచో వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలి. (2) టిబి (క్షయ) వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నుంచి 8 నెలలు క్రమం తప్పకుండా డాట్స్ మందులు వాడాలి. (3) ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణ లో ఇచ్చే డాట్స్ మందులు మాత్రమే వాడాలి. (4) తేమడ పరీక్షలు సరైన సమయంలో చేయించుకోవాలి. (5) టిబి (క్షయ) నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం వారు అందిస్తున్నారు
అని లిల్లీ మేరి తెలిపారు.

● టీనేజ్ యువతపై టిబి పంజా

టీనేజ్ యువత పై టిబి పంజా విసురుతుంది. రాష్ట్రంలో టిబి రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న హెచ్ఐవి బాధితులు, చిన్నారుల్లోనే కాదు. టీనేజ్ అమ్మాయిలలోనూ ఇది వెలుగు చూస్తుంది. జన సమూహం ఎక్కువగా ఉన్న హాస్టల్లో ఉండడం, సరైన వ్యాయామం లేకపోవడం, పోటీ పరీక్షల పేరుతో పెరుగుతున్న ఒత్తిడికి తోడు ఆశించిన స్థాయిలో పౌష్టికాహారం అందకపోవడంతో రోక నిరోధక శక్తి తగ్గుతుంది. మరి కొంతమంది ఉదయం పూట ఏమీ తినకుండానే ఖాళీ కడుపుతో కాలేజీకి బయలుదేరి, మధ్యాహ్నం క్యాంటీన్లో రెడీమేడ్ ఫుడ్ తో కడుపు నింపుకోవడం వెరసి పౌష్టికాహార లోపం ఏర్పడుతుంది. దీంతో చాలామంది టిబి బారిన పడుతున్నారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

● ఇక డైలీ గోలి...

వారానికి మూడు రోజులు కోర్సు విధానంలో టిబి వ్యాధిగ్రస్తులు గోలీలు వేసుకోవడం మరిచిపోతే ఇబ్బందులు ఎదురయ్యేవి. వ్యాధిగ్రస్తులు మాత్రలు వేసుకోవటం ఏరోజు మరిచిపోయిన కోర్సు మొత్తం మళ్ళీ ప్రారంభించాల్సి ఉండేది. దీంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గకపోగా, ఏటేటా కొత్త వారిని గుర్తిస్తుండేవారు. ఈ మేరకు లోపాలను సవరించేందుకు కొత్త విధానములో రోజు మాత్రలు వేసుకోవడంతో ఎవరూ మర్చిపోరని, తద్వారా వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని ప్రభుత్వం భావించింది. ఈ కొత్త విధానములో వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకునే అవకాశం ఉంది. నిత్యము గోలీలు వేసుకుంటే టిబి సూక్ష్మజీవులు త్వరగా నాశనమై వ్యాధి క్రమంగా తగ్గుతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

● చిన్నపిల్లలకు ప్రత్యేకం

టిబి బారిన పడిన చిన్నారులకు ప్రస్తుత విధానంలో మార్పులు చేశారు. గతంలో గోలీలు మింగేందుకు చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదుల మేరకు సులువుగా నీటిలో కరిగిపోయే మందులను సిద్ధం చేశారు. దీంతో చిన్న పిల్లలకు గోలీలను నీటిలో కలిపి పిల్లలకు తాగిస్తే సరిపోతుంది అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

● క్షయ వ్యాధిగ్రస్తులకు 500 రూపాయలు

క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులతో పాటు ప్రభుత్వం 500 రూపాయలు అందజేస్తుంది. బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు పౌష్టికాహారము తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు బాధితులపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న వ్యాధిగ్రస్తులకు పాలు, పండ్లు, గుడ్లు వంటి అదనపు పౌష్టికాహారము తీసుకోవడానికి ఈ సహాయాన్ని అందిస్తున్నది అని ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

● అందుబాటులో డాట్స్

టిబి వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉందని, టిబి వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఆయా గ్రామాలలో డాట్స్ మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతినెల 5వ తేదీన టిబి రోగులకు సంబంధించి వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితిలపై ప్రభుత్వం సమాచారాన్ని తీసుకొని మరింత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్
లిల్లీ మేరి తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

దామోదర రాజనర్సింహ





అందోల్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : మునిపల్లి, రాయికోడు, మండలాల్లో 1.213, మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీఅర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, అందోల్ నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి,మండల కేంద్రంలో (ఎస్ఆర్ఆర్) గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగామునిపల్లి,రాయికోడ్, మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారుఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేయూత పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని,పేదలకు ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించే సామాజిక భద్రత అనిపేర్కొన్నారు .రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు,ప్రజల ఆరోగ్యం, నాణ్యమైన విద్య, కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. అనారోగ్యంతోకుటుంబాలు అప్పులపాలు కాకుండా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, ప్రతి గ్రామంలో వైద్య సదుపాయాలను బలోపేతం చేయాలని తెలిపారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందన్నారు.
1,213 మందికి నూతన పింఛన్లుజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మాట్లాడుతూ, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారునికి చేరేలాచూ డటమేఅధికారులలక్ష్యమన్నారు.పింఛన్ అనేది కేవలం డబ్బు మాత్రమే కాదని, దానితో లబ్ధిదారులకుఆత్మవిశ్వాసం, భద్రతకలు గుతాయని పేర్కొన్నారు. మునిపల్లి, మండలంలో 629, మందికి, రాయికోడ్, మండలంలో 584, మందికి కలిపి మొత్తం 1,213,మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు, జిల్లావ్యాప్తంగా మొత్తం 18,591 నూతన పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలనుసద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆయా మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, మహిళా సర్పంచులు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు నూతన పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.....

పంచలింగాల్ కు 1రి పింఛన్ పత్రాలు స్వీకర్ చేతుల మీదుగా అందజేశారు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా: మర్పల్లి ఎంపీడీవో కార్యాల యం ఆవరణంలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ ప్రోసిడింగ్ పత్రాలు వికారాబాద్ శాస నస భ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలిపారు పంచలింగాల్ గ్రామానికి 19 పింఛన్ రావడం జరిగింది అని తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఒంటరి స్త్రీ లు వితంతువులు వయవృద్ధులు ఈరోజు ఎంతో సంతోషంగా ఉన్నట్టు తెలిపారు కార్యక్రమంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో శాంతమ్మ, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రఫీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్..






జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.24 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే మధురానగర్ హెచ్ బ్లాక్ తదితరులు పాల్గొన్నారు.

సమీపంలో సుమారు రూ.18 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కూడా ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జున రెడ్డి, వెంకటేష్, శౌరి రాజన్, సురేఖ

దేశంలోని నగరాల్లో భారీగా పెరుగుతున్న వాయు కాలుష్యం.. ఊపిరితిత్తులకు హాని కలిగిస్తాయంటున్న వైద్యులు..

దీపావళి పండుగ సందర్భంగా కాల్చిన బాణసంచా ప్రభావంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గాలిలోని విషపూరిత కాలుష్య కణాల స్థాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన రోజువారీ పరిమితి కంటే 58 రెట్లకు పైగా నమోదైంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో ఒకటైన ఢిల్లీలో దీపావళి పండుగను లక్షలాది మంది బాణసంచా కాల్చి జరుపుకుంటారు. ఇప్పటికే వాహనాల పొగ, పంట వ్యర్థాలను తగలబెట్టడం, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం కారణంగా శీతాకాలంలో నగరాన్ని పొగమంచు కమ్ముకుంటోంది. ఈ పరిస్థితిని బాణసంచా కాల్చడం మరింత తీవ్రతరం చేస్తోంది. ఊపిరితిత్తులకు హాని కలిగిస్తాయి..ఈ నెలలో సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని విడుదల చేసేలా రూపొందించిన పచ్చ బాణసం చాను పరిమితంగా వినియోగించేందుకు అనుమతించింది. అయినప్పటికీ, ఆంక్షలను చాలాచోట్ల పాటించకపోవడంతో దీపావళి రాత్రి నగరమంతా బాణసంచా పేలుళ్లతో మారుమోగింది. బాణసంచా కాల్చడం గరిష్ఠ స్థాయికి చేరుకున్న తర్వాత మండీర్ మార్గ్ ప్రాంతంలో గాలిలోని పీఎం 2.5 సూక్ష్మ కాలుష్య కణాల స్థాయి ప్రతి ఘనపు మీటరుకు 879 మైక్రోగ్రాములకు చేరింది. నగర ప్రభుత్వ పర్యవేక్షణ కేంద్రం నుంచి సేకరించిన వివరాలను ఐక్యూ ఎయిర్ సంస్థ వెల్లడించింది. ఇది ప్రపంచ



ఆరోగ్య సంస్థ సూచించిన రోజువారీ గరిష్ఠ పరిమితి కంటే దాదాపు 59 రెట్లు ఎక్కువ. ఈ సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల్లోకి చేరి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తాయి.కాలుష్యం ఏర్పడేందుకు కారణాలు ఇవే..కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ అధికారులు ఇటీవలి వారాల్లో వాహనాల రాకపోకలు, నిర్మాణ పనులపై పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. మూడు కోట్ల మందికి పైగా నివసించే ఈ నగరంలో శీతాకాలపు వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే పొగ 23 శాతం కారణమవుతోంది. పంట వ్యర్థాలను తగలబెట్టడం సహా జీవ పదార్థాలను కాల్చడం వల్ల 20 శాతం కాలుష్యం ఏర్పడుతోంది. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలతో సహా పరిశ్రమల వాటా సుమారు తొమ్మిది శాతంగా ఉంది. అయితే, వాహనాలు, పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలు, జీవ పదార్థాలను కాల్చడం వల్ల విడుదలయ్యే వాయువులు వాతావరణంలో రసాయనిక చర్యలకు లోనై ఏర్పడే ద్వితీయ సూక్ష్మ కణాలే అత్యధికంగా 27 శాతం కారణమవుతున్నాయి.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్

◆ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17ఏటూరు నాగారం : మంగళవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భర్తలను కోల్పోయిన మహిళలు, ఒంటరి మహిళలు, ఆసరా లేని వారికి పింఛన్ల మంజూరులో ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు ఉత్తర్వులు అందిస్తున్నామని, ఈ పత్రాలు పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నూతన పింఛన్ల కోసం పెద్ద సంఖ్యలో మహిళలు దరఖాస్తు చేసుకున్నారని, పరిశీలన అనంతరం సుమారు 3.5 లక్షల మంది మహిళలకు పింఛన్ల మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో ములుగు నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పింఛన్లు మంజూరు చేశామని, ఏటూరునాగారం మండలంలో కూడా గతంలో పలువురికి నూతన పింఛన్లు అందించినట్లు తెలిపారు. పేద కుటుంబాలకు నెలవారీ పింఛన్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని, లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం చూడటమే తమ లక్ష్యమన్నారు.అర్హత ఉండి పింఛన్లు మంజూరు కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. అలాంటి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా సహకరించాలన్నారు. ఇప్పటికే మంజూరైన పింఛన్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడూ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని పేద కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. గత విడతలో 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని, ప్రస్తుతం మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు మరో 3 వేల నుంచి 5 వేల ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రెండు మూడు నెలల్లో మరిన్ని విడతల్లో ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని, అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇండ్లు అందించడమే లక్ష్యమన్నారు. మహిళలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లను వారి పేరిట మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మహిళలకు సొంతింటిపై హక్కు ఉండాలని, అందుకే ఇంటి హక్కు పత్రాలను మహిళల పేరిట అందిస్తున్నామన్నారు. మహిళలకు సొంతిల్లు ఉండటం ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు భవిష్యత్తుపై భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

● 12 గ్రామ పంచాయతీల్లో 463 నూతన చేయూత పింఛన్లు

ఏటూరునాగారం మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో మొత్తం 463 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. గ్రామ పంచాయతీల వారీగా అల్లంవారి ఘనపూర్‌లో 21 మందికి, చెల్పాకలో 13 మందికి, చిన్నబోయినపల్లిలో 32 మందికి, ఏటూరునాగారంలో 181 మందికి, కొండాయిలో 32 మందికి, కోయగూడ ఎల్లాపూర్‌లో 30 మందికి, ముల్లకట్టలో 16 మందికి, రామన్నగూడెంలో 23 మందికి, రోహిర్‌లో 37 మందికి, శంకరాజుపల్లిలో 24 మందికి, శాపల్లిలో 18 మందికి, శివాపూర్‌లో 36 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి.

● రూ.68.10 లక్షలతో విద్యుత్ డివిజన్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలో రూ.68.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన విద్యుత్ డివిజన్ కార్యాలయ భవనానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. నూతన కార్యాలయ భవనం అందుబాటులోకి వస్తే విద్యుత్ శాఖ అధికారులకు అవసరమైన కార్యాలయ వసతులు సమకూరడంతో పాటు విద్యుత్ సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ మరింత మెరుగుపడనుంది.అనంతరం మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, తలసేమియా బాధితులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో సుమారు 3.5 లక్షల మంది మహిళలు ఉన్నారని, గత రెండు రోజులుగా ములుగు నియోజకవర్గంలో పర్యటిస్తూ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉండి పింఛన్లు అందని వారి దరఖాస్తులను తిరిగి పరిశీలిస్తామని, తాజాగా మరో 13 వేల మందిని జాబితాలో చేర్చినట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు బస్సుల కేటాయింపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్ల రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కూడా ప్రారంభించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు,
సంబంధిత అధికారులు తదితరులు
పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రయోజనాలు అందేలా కృషి చేయాలి

◆ నవంబర్ 19 నుంచి బీమా నమోదు శిబిరాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

◆ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17కలెక్టరేట్ :మంగళవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, నమోదు శిబిరాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 19న ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న సంపాదన సభ్యుల్లో ఒకరికి బీమా వర్తిస్తుందని, ఆ వ్యక్తి మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. పథకం అమలులో ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, అర్హులైన ఏ కుటుంబం బీమా ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని సూచించారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహించే శిబిరాలకు పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా నియమించాలని, ప్రతి ఐదు శిబిరాలకు ఒక పర్యవేక్షణ అధికారి చొప్పున 35 మంది అధికారులతో పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రేషన్ దుకాణాల పరిధిలోని కుటుంబాల వివరాలను ఆధారంగా చేసుకొని అర్హులైన వారిని గుర్తించాలని, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.శిబిరాల నిర్వహణకు ముందుగానే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, ప్రతి శిబిరంలో రోజుకు ఎన్ని కుటుంబాల నమోదును పూర్తి చేయాలనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. డిసెంబర్ 18 నాటికి నమోదు ప్రక్రియను పూర్తి చేసేలా కాలపట్టిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. శిబిరాల వారీగా నమోదు పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కోరిన వెంటనే సమాచారం అందించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు సంబంధించి ఇప్పటికే అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ముందస్తుగా రూపొందించిన దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన వివరాలను పూర్తి చేయాలని తెలిపారు. మండలాల వారీగా అందించే కుటుంబాల సమాచారాన్ని వినియోగించుకొని, దరఖాస్తుల ప్రింటింగ్‌ను మండల స్థాయిలోనే చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అన్ని దరఖాస్తులను ఒకేచోట ముద్రించకుండా, మండలాల వారీగా ప్రక్రియను నిర్వహించడం వల్ల గ్రామ పంచాయతీలకు సకాలంలో అందజేయడం సులభమవుతుందని తెలిపారు.రేషన్ కార్డులు లేని కుటుంబాల నుంచి నిర్దేశిత దరఖాస్తుల ద్వారా వివరాలు సేకరించి, నిబంధనల ప్రకారం అర్హతను పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తులో కుటుంబ సభ్యుల పేర్లు, వయసు, బంధుత్వం, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.
ఆధార్ ఆధారిత ఓటీపీ ధ్రువీకరణతో పాటు అవసరమైన సందర్భాల్లో బయోమెట్రిక్ ధ్రువీకరణకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు పూర్తయిన అనంతరం దరఖాస్తు ప్రింట్ అవుట్ తీసుకొని సంబంధిత వ్యక్తి సంతకం పొందాలని, ఆ పత్రాలను సురక్షితంగా భద్రపరచాలని తెలిపారు. ఖాళీ దరఖాస్తులపై సంతకాలు తీసుకోరాదని, పూర్తి చేసిన దరఖాస్తులు పోగొట్టడం, దుర్వినియోగం కావడం వంటి ఘటనలకు అవకాశం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.జీవిత బీమా ప్రయోజనాల మంజూరులో నామినీ వివరాలు అత్యంత కీలకమని, వాటి నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించిన సందర్భంలో ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబ సభ్యులు బీమా సొమ్ము పొందేందుకు ఇబ్బందులు పడే పరిస్థితి రాకూడదని పేర్కొన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్నప్పుడు వారికి కేటాయించే వాటాల మొత్తం వంద శాతం ఉండేలా చూడాలని, మైనర్లను నామినీలుగా పేర్కొన్న సందర్భంలో నిబంధనల ప్రకారం సంరక్షకుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి వివరాన్ని లబ్ధిదారులతో ధ్రువీకరించుకున్న తర్వాతే నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.లబ్ధిదారులు తమ గ్రామం లేదా మున్సిపాలిటీ వార్డుకు కేటాయించిన శిబిరంలోనే నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి వేర్వేరు ప్రాంతాల్లో దరఖాస్తులు నమోదు కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కుటుంబాల సంఖ్య అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అదనపు శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ప్రతి నమోదు శిబిరంలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, అవసరమైన సాంకేతిక పరికరాలు, దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఇంటర్నెట్, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు తాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పథకంపై గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అర్హతలు, అవసరమైన పత్రాలు, నమోదు విధానంపై స్పష్టమైన సమాచారం అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఆన్‌లైన్ నమోదు విధానంపై తగిన శిక్షణ ఇవ్వాలని, ప్రారంభ దశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైతే ఇతర జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాలను కూడా



తెలుసుకొని నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలో నమోదు ప్రక్రియ పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని తెలిపారు. మొత్తం అర్హ కుటుంబాలు, స్వీకరించిన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, వాటికి గల కారణాలతో నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.
పథకం విజయవంతమైన అమలుకు రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ నుంచి ఆన్‌లైన్ నమోదు, ధ్రువీకరణ, పత్రాల భద్రత వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై అధికారులకు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, సిపిఓ, మున్సిపాలిటీ కమిషనర్, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత
అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల నిరీక్షణకు తెర.. పేదల సంక్షేమానికి పెద్దపీట!

- అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ ఇందిరమ్మ ఇల్లు.. మూడో, నాలుగో విడతల్లోనూ మంజూరు
- కొత్తగా 4.5 లక్షల చేయూత పింఛన్లు.. మహిళలకు ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం.. రైతులకు భరోసా
- సంక్షేమ పథకాల అమలులో రాజకీయ వివక్షకు తావులేదు -- ఎమ్మెల్యే మట్టా రాగమయి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి







సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17: పదేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు చేయూత పింఛన్లు, సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఆశపడుతున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని, పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలు, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

● ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ.. పదేళ్ల పాలన అనంతరం మార్పు కోరుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆశీర్వదించారని అన్నారు. ప్రజల నమ్మకంతోనే ప్రజాప్రతినిధులుగా సేవలందించే అవకాశం లభించిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నామని తెలిపారు.

ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు చేయూత పింఛన్లు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం మంజూరు పత్రాలు అందించడం సంతోషకరమన్నారు.

● ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, సత్తుపల్లి నియోజకవర్గంలో తొలి విడతలో 3,500 ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు. రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. అర్హులైన పేదలకు మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు.

● కొత్తగా 4.5 లక్షల పింఛన్లు మంజూరు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు దీపావళి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, గీత కార్మికులు తదితర వర్గాలకు ఈ పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అన్నారు.సత్తుపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలో సుమారు 1,252 మందికి ప్రతినెలా రూ.2.18 కోట్ల మేర పింఛన్లు అందుతున్నాయని వెల్లడించారు. పింఛన్ పొందుతున్న వ్యక్తి మరణిస్తే, ఆ కుటుంబంలో అర్హత ఉన్న మరో సభ్యుడికి పింఛన్ కొనసాగించే విధానాన్ని కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు.

● మహిళా సాధికారతే లక్ష్యం

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ వినియోగానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని తెలిపారు.కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత 33 నెలల్లో రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించినట్లు వివరించారు. మహిళల అభిరుచికి అనుగుణంగా బతుకమ్మ చీరల పంపిణీ చేపడుతున్నామని, ఈసారి చిలకపచ్చ రంగు చీరలను అందించనున్నట్లు ప్రకటించారు.

● రైతులకు భరోసా.. యువతకు ఉద్యోగాలు

రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ వంటి పథకాలతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.విద్య, వైద్య రంగాల్లో పేదలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని, మరో 14 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను తీసుకురావడం ద్వారా యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

● అప్పుల భారం ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పుల భారం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలును ఎక్కడా ఆపలేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏడాదికి సుమారు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, సన్నబియ్యం పంపిణీకి సుమారు రూ.13 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నామని వివరించారు.
ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక విడతతో ముగిసిపోయేది కాదని, రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తుందని అన్నారు.

● ప్రభుత్వ స్థలాలు గుర్తించి పేదలకు ఇంటి స్థలాలు

గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించామని వెల్లడించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు కూడా సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

● గత పాలనపై మంత్రి విమర్శలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై భారీ అప్పుల భారం పడిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. తెలంగాణ ప్రజల సొమ్ము దుర్వినియోగమైందని ఆరోపిస్తూ, గతంలో ప్రభుత్వ ఖర్చులపై ప్రశ్నించని వారు ఇప్పుడు ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపడుతున్న పెట్టుబడుల కార్యక్రమాలను విమర్శించడం సరికాదన్నారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కీలక పాత్రను గుర్తుచేస్తూ, రాజకీయ నష్టాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆకాంక్షను గౌరవించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను రాజకీయ కోణంలో చూడకూడదని, విమర్శలకు కూడా హద్దు ఉండాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

● అర్హతే ప్రామాణికం.. అవినీతికి తావులేదు

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో రాజకీయ వివక్షకు తావుండదని మంత్రి,





ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ కులం, మతానికి చెందిన వారైనా అర్హత ఉంటే ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ప్రతి రూపాయి నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా వ్యవహరిస్తామని, అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందని ముగ్గురు నేతలు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రెహన బేగం, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

- మహిళా సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 17మంగపేట :మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైదానంలో 15 గ్రామ పంచాయతీలకు, రాజుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మరో 10 గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాల్లో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. రాజుపేటలో మహిళా సంఘాలకు రుణాల చెక్కులను కూడా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో వారికి అనేక విధాలుగా ప్రయోజనాలు చేకూరేలా స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సంఘాల్లో చేరడం ద్వారా ఆర్థిక భరోసాతో పాటు పరస్పర సహకారం, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యత్వం పొందాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉన్న మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ఒక్కో మహిళా సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రుణాలకు సంబంధించిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం సంఘాల ఖాతాల్లో జమ చేస్తోందని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేద మహిళలకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన పెట్టుబడి సమకూర్చుకోవడం కష్టమవుతుందని మంత్రి తెలిపారు. అలాంటి మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉంటే బ్యాంకు రుణాల ద్వారా ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇంటి పునాది నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం పొందడంలో మహిళా సంఘాలు ఎంతో ఉపయో గపడతాయని పేర్కొన్నారు.మహిళా సంఘాలు కేవలం రుణాలు పొందడానికే కాకుండా సభ్యులకు ఆపద సమయంలో అండగా నిలిచే వ్యవస్థలుగా పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. సంఘాల్లో సభ్యత్వం కలిగిన మహిళలు ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు రూ.10 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల్లో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించుకోవాలని సూచించారు.అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు చేయూత పింఛన్లు అందించడం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పింఛన్లు అందని అర్హులైన వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

●25 గ్రామ పంచాయతీల్లో 659 నూతన చేయూత పింఛన్లు

మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 659 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 146 మంది దివ్యాంగులు, 417 మంది వితంతువులు, 96 మంది ఒంటరి మహిళలు ఉన్నారు. గ్రామ పంచాయతీల వారీగా అకినేపల్లి మల్లారంలో 15 మందికి, బాలన్నగూడెంలో 13 మందికి, బ్రాహ్మణపల్లిలో 17 మందికి, బుచ్చంపేటలో 17 మందికి, చెరుపల్లిలో 26 మందికి, చుంచుపల్లిలో 15 మందికి, దోమేడలో 22 మందికి, కమలాపూర్‌లో 118 మందికి, కతిగూడెంలో 8 మందికి, కోమటిపల్లిలో 33 మందికి, కొత్త మల్లూరులో 9 మందికి, కొత్తూరు మోట్లగూడెంలో 14 మందికి, మల్లూరులో 43 మందికి, మంగపేటలో 57 మందికి, నర్సాయిగూడెంలో 6 మందికి, నర్సాపూర్‌లో 33 మందికి, నరసింహసాగర్‌లో 45 మందికి, నిమ్మగూడెంలో 14 మందికి, పురెడుపల్లిలో 4 మందికి, రాజుపేటలో 39 మందికి, రామచంద్రునిపేటలో 18 మందికి, రమణక్కపేటలో 24 మందికి, తిమ్మంపేటలో 40 మందికి, వాగొడ్డు గూడెంలో 15 మందికి, వాడగూడెంలో 14 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి.

●467 మహిళా సంఘాలకు రూ.35.25 కోట్ల రుణాలు

మంగపేట మండలానికి చెందిన 467 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.35 కోట్ల 25 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రి దనసరి అనసూయ సీతక్క రాజుపేటలో పంపిణీ చేశారు. అలాగే అత్యంత నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు రూ.51 లక్షల 30 వేల వీఆర్ఎఫ్ నిధులను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు.అనంతరం రాజుపేట గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు నూతన భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

గ్రిండర్ యాప్‌తో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



హైదరాబాద్:డేటింగ్ యాప్ ద్వారా పరిచయాలు! వీడియో కాల్స్ చేస్తూ ఆస్తుల వివరాలు ఆరా! నమ్మకంగా మాట్లాడుతూ యువకులతో డేటింగ్! మద్యంలో మత్తుమందు కలిపి బంగారు ఆభరణాలు చోరీ! అనంతరం ఫోటోలు తీసి బ్లాక్ మెయిలింగ్! ఇదీ స్వలింగ సంపర్కుల పేరిట హైదరాబాద్‌లో సాగిస్తున్న నయాదందా. పక్కా సమాచారంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారి నుంచి 36 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని గురించి పూర్తి వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.పరిచయాలు పెంచుకుని బ్లాక్‌మెయిల్‌ఈజీ మనీకి అలవాటుపడి సరికొత్త దోపిడీకి పాల్పడుతున్న ముఠాగుట్టు రట్టైంది. గ్రిండర్ యాప్ ద్వారా యువకులతో పరిచయాలు పెంచుకొని ఆపై బ్లాక్‌మెయిల్, దోపిడీకి పాల్పడుతున్న ఐదుగిరిని మల్కాజ్‌గిరి పోలీసులు అరెస్ట్ చేశారు. డేటింగ్ యాప్ ద్వారా యువకులకు వలవేస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీగా డబ్బులు కాజేసినట్లు గుర్తించారు. నిందితులంతా కలిసి గ్రిండర్ యాప్‌లో ఆన్‌లైన్ చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా బాధితులతో పరిచయం పెంచుకొని మోసాలకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితులు ఒంటరిగా ఉంటున్నారా? వారి వద్ద బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఉన్నాయా అనే వివరాలని వీడియో కాల్స్‌లో ముందే ఆరా తీసేవారని పోలీసులు తెలిపారు.మద్యంలో మత్తు మందుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ ప్రధాన నిందితుడు. తేజావత్ సంతోశ్(25), కబానోతు విద్యాసాగర్(21), బానోతు కార్తీక్(18), రెడ్డిగారి దినేశ్ కుమార్ రెడ్డి(32) అలాగే చందుతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు. దినేశ్ వృత్తిరిత్యా వైద్యుడు. గతంలో పలు ఆసుపత్రిలో పనిచేశాడు. అయితే దినేశ్‌కు ఒకటే కిడ్నీ ఉండటంతో ఎక్కువ కష్టపడకుండా డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. ఆ ఉద్దేశంతోనే ఈ ముఠాతో చేతులు కలిపాడు. ఈ ముఠా నేరం చేసే విధానం కూడా పక్కా ప్రణాళికతో ఉండేది. గ్రిండర్ యాప్‌లో బాధి తుడిని గుర్తించేవారు. బాధితులకు నమ్మకం కుదిరిన తర్వాత, ఇంటికి పచ్చి కలిసి మద్యం సేవించేవారని తెలిపారు. ప్రణాళిక ప్రకారం మద్యంలో మత్తుమందు కలిపి ఇచ్చి బాధితులు స్పృహ కోల్పోయాక ఇంట్లోని బంగారం, విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యే వారని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు.“తేజావత్ సంతోశ్, కబానోతు విద్యాసాగర్, బానోతు కార్తీక్, దినేశ్ కుమార్ వీరంతా ముఠాగా ఏర్పడి గ్రిడ్ అనే గే యాప్ ద్వారా దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితులకు మాయమాటలు చెప్పి నమ్మించేవారు. వీడియోకాల్ ద్వారా బాధితుల ఒంటిపై ఉండే బంగారాన్ని గమనించేవారు. అలా బాధితుడి ఇంటికి వెళ్లి మత్తు మందు కలిపిన బీరు ఇచ్చి నగదును తీసుకుని పరారయ్యేవారు. మాకు అందిన ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద ఉన్న సొమ్మును స్వాధీనం చేసుకున్నాం” – సుమతి, మల్కాజ్‌గిరి సీపీనిందితుల నుంచి సొమ్ము స్వాధీనంనిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 14 నేరాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వ్యక్తిగత , ప్రైవేట్‌ఫోటోలు, వీడియోలని ఎట్టిపరిస్థితుల్లో పరిచితులతో పంచుకోవద్దని వివరించారు. మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

నిమ్స్ ఆసుపత్రిలో మరోసారి ఏసీబీ సోదాలు.. టెండర్ల రికార్డుల పరిశీలన




హైదరాబాద్, నవంబర్ 17: నగరంలోని నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆస్పత్రిలో ఏసీబీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో రికార్డ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు 10 మంది ఏసీబీ అధికారుల బృందం తనిఖీల్లో పాల్గొంది. గత నెల అక్టోబర్‌లో జరిగిన సోదాలకు అనుగుణంగా మరోసారి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. మ్యాన్‌పవర్ రిక్రూట్‌మెంట్, సెక్యూరిటీ, క్యాంటీన్, స్టోర్స్, మెడికల్ షాపు టెండర్ల పత్రాలను పరిశీలించినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు అడిగిన డాక్యుమెంట్స్‌ను డాక్టర్లు అందించినట్లు తెలుస్తోంది.ఈ ఏడాదిలో వరుసగా నాలుగోసారి నిమ్స్ ఆస్పత్రిలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. గత నెల నిమ్స్‌లో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. క్యాంటీన్, మెడికల్ స్టోర్లు, సర్జికల్ స్టోర్లలో సోదాలు చేశారు. లంచాల వ్యవహారానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. 2014 నుంచి నిమ్స్ హాస్పిటల్లో జరిగిన అక్రమార్కుల దందాపై ఫోకస్ పెట్టిన ఏసీబీ ఈ మేరకు సోదాలు నిర్వహిస్తోంది.లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్నిమ్స్‌లో నిధుల అవకతవకలు, ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్ మంజూరు అయ్యింది. భాస్కర్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. ప్రతి మంగళవారం పోలీసుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రూ.25 వేల నగదు, రెండు పూచీకత్తులు సమర్పించాలని లక్ష్మీ భాస్కర్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగి లిన భూమ ులను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తో ంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయిం చిన భూ మిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందో బస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికా రులు వెల్లడించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ఫ్లాట్ల వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

‘హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి’




హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగతంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏఏలో భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్ఛలవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నందున హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోడూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

ఓఆర్ఆర్‌పై సైన్ బోర్డులు కనిపించక కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం



హైదరాబాద్ :నగరం చుట్టూ విస్తరించి ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. అవసరమైన ప్రదేశాలలో సూచిక బోర్డులు లేక అవస్థలు పడుతున్నారు. అవి ఉన్నచోట చెట్ల కొమ్మలు అల్లుకు పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వారు దిగాల్సిన ప్రదేశానికి 20–30 కిలోమీటర్ల ముందుకెళ్లి, ఆ తర్వాత విషయం గ్రహించి సర్వీస్ రోడ్డు మీదుగా వెనక్కి ప్రయాణిస్తున్నారు. తాము తరచుగా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని వాహనదారులు తమ అనుభవాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హెచ్ఎండీఏ అధికారులను ట్యాగ్ చేస్తున్నారు.సూచికలు కనిపించకపోవడంతో తికమకహైదరాబాద్? ఔటర్ రింగ్ చుట్టూ 22 ఇంటర్ ఛేంజ్‌లు ఉన్నాయి. సర్వీస్ రోడ్డుపై నుంచి ఔటర్ రింగ్‌లోకి రావాలంటే ఇంటర్‌ఛేంజ్ ద్వారానే రావాలి. ఔటర్ రింగ్ నుంచి కిందకు వెళ్లేటప్పుడూ ఇంటర్‌ఛేంజ్‌ల నుంచే కిందకు దిగాల్సి ఉంటుంది. దీనికోసం వాహనదారులు 5 కిలోమీటర్ల ముందుగానే సూచిక బోర్డులను చూసుకొని, దీనికి అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలి. అయితే ఈ బోర్డులు ఒకటి లేదా రెండుచోట్ల మాత్రమే ఉంటున్నాయి. కొన్ని చోట్ల చెట్ల కొమ్మలతో సూచికలు మూసుకుపోతున్నాయి.దారి తప్పిపోయామని గ్రహించి తిరుగు ప్రయాణంఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులకు ఔటర్ రింగ్ గురించి పెద్దగా అవగాహన ఉండదు. దీంతో వారు సైన్ బోర్డులను చూడకుండా ముందుకు వెళుతున్నారు. కొన్నిసార్లు కిలోమీటర్ల మేర ముందుకు వెళ్లి దారి తప్పిపోయామని గ్రహించి వెనక్కి తిరిగి వస్తున్నారు. ఓఆర్ఆర్ నిర్వహణకు ప్రతి సంవత్సరం భారీగా నిధులు వెచ్చిస్తున్నారు. అయితే చెట్లు, కొమ్మలు కత్తిరించకపోవడం, అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ మార్గాల్లో నిత్యం సమస్యలేపటాన్‌చెరు – మేడ్చల్ మధ్య సర్వీస్ రోడ్డుకు లేదా ఎగ్జిట్‌లకు దారితీసే సూచిక బోర్డులను చెట్లు, పొదలు పూర్తిగా కప్పివేస్తున్నాయి.ఘట్‌కేసర్ – పెద్ద అంబర్‌పేట మార్గంలో చెట్ల కొమ్మలు స్పీడ్ లిమిట్ బోర్డులకు అడ్డుగా ఉంటున్నాయి. ఎగ్జిట్? 17, 18ల ముందున్న సైన్? బోర్డులను చెట్ల కొమ్మలు పూర్తిగా కప్పేసి ఉంటున్నాయి.శంషాబాద్ – రాజేంద్రనగర్ మార్గాల్లోని విమానాశ్రయ కారిడార్‌లో సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్పీడ్? లిమిట్ తెలియకపోవడం తోసరైన సైన్ బోర్డులు లేకపోవడం, స్పీడ్? లిమిట్ తెలియకపోవడంతో ఔటర్ రింగ్ రోడ్డులోకి ప్రవేశించే కొత్త వాహనదారులు గందరగోళానికి గురవుతున్నా రు. కొన్నిసార్లు ముందు పార్క్ చేసిన వాహనాలను ఢీకొంటున్నారు. రాత్రి వేళలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి.ఎక్కడికక్కడ భారీ వాహనాలు నిలపడంతోమరోవైపు ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ట్రక్కులను నిలిపి ఉంచుతున్నారు. ఈ కారణంగా నూ సైన్ బోర్డులు కనిపించడం లేదు. ఇలా ఎక్కడికక్కడ వాహనాలు నిలపడంతో దారి తప్పిపోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రమాదాలూ సంభవిస్తున్నాయి. రోడ్డు మెలిక తిరిగే ప్రాంతాల్లో వాహనాలు పార్కు చేసినా, రాత్రి సమయాల్లో వాహనాన్ని నిలిపినా వెనక నుంచి వస్తున్న వాహనాలు సైతం ఢీకొట్టి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ తరహా ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

హైదరాబాద్‌లో కల్తీ మద్యం కలకలం.. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ విక్రయాలు




హైదరాబాద్, నవంబర్ 17: నగరంలో కల్తీ మద్యం కలకలం రేపింది. చీప్ లిక్కర్‌ను మిక్సింగ్ చేసి ఖరీదైన బ్రాండ్ల పేరుతో కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసులు కథనం ప్రకారం.. శంషాబాద్‌లోని శాతంరాయి ప్రాంతంలో నివాసముండే అశోక్ అనే వ్యక్తి.. బగ్గ డిస్టిలరీలో ఉద్యోగం చేసేవాడు. కొన్ని రోజుల క్రితం ఉద్యోగం మానేసి.. క్యాబ్ డ్రైవర్‌గా పనికి చేరాడు. అయితే.. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో.. డిస్టలరీలో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించి.. కల్తీ మద్యం తయారీకి తెరలేపాడు. తన ఇంటి వద్దనే మద్యం తయారు చేసి.. క్యాబ్ నడుపుతూ.. మద్యాన్ని డెలివరీ చేస్తున్నాడు. కాగా.. ఈ దందాను గమనించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ ధనుంజయ్ డీటీఎఫ్ అధికారులకు సమాచారం అందించగా.. ఈ వ్యవహారం బయటపడింది.ఎక్సైజ్ అధికారులు అశోక్ ఇంటిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ నింపుతుండగా.. అశోక్‌ను పట్టుకున్నారు. 560 విలువైన డాన్ టెన్ చీప్ లిక్కర్‌తో.. ఖరీదైన మద్యం బాటిల్స్‌ను నింపుతున్నట్లు వారు గుర్తించారు.స్క్రూవ్ దుకాణం నుంచి ఖాళీ ఖరీదైన మద్యం బాటిళ్ల సేకరించి.. వాటిని శుభ్రపరచి.. కల్తీ మద్యాన్ని నింపి విక్రయిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 10 ఫుల్ బాటిల్స్ కల్తీ మద్యాన్ని, 30 ఖాళీ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం.. కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న అశోక్‌తో పాటు.. అతనికి సహకరించిన స్క్రూవ్ దుకాణం యజమాని యాకూబ్ పాషాలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రిజిస్ట్రేషన్లలో అక్రమాలపై విజిలెన్స్ ఫోకస్
భూముల డాక్యుమెంట్లను తనిఖీ చేస్తున్న అధికారులు



హైదరాబాద్, నవంబరు 17 : వనస్థలిపురం మునగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు (మంగళవారం) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు ఆరా తీశారు. భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశారు.ఈ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ సోదాల్లో ఏయే అంశాలు వెలుగులోకి వచ్చాయనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. విజిలెన్స్ అధికారుల తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత – స్థానికుల రాకతో పారిపోయిన జేసీబీ డ్రైవర్



హైదరాబాద్:హైదరాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే హైటెక్ సిటీ ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ పశువుల ఆసుపత్రి భవనాన్ని అర్ధరాత్రి వేళ కూల్చివేయడం స్థానికంగా కలకలం రేపింది. ఇదేదో ప్రైవేటు వ్యక్తులు చేసిన పని అనుకుంటే పొరపాటు. స్వయంగా మున్సిపల్ అధికారులే కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ శాఖకు చెందిన భవనాన్ని సదరు శాఖకు ఎటువంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే నేలమట్టం చేశారు. ఇందతా ప్రభుత్వ ఆసుపత్రి వెనక ఉన్న ఓ బడా వాణిజ్య సముదాయానికి మేలు చేసేందుకు అధికారులు చేస్తున్న వ్యవహారంగా తెలుస్తోంది.ఇది ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిమాదాపూర్? పోలీస్ స్టేషన్? నుంచి సైబర్? టవర్స్?కు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే పశువుల ఆసుపత్రి భవనం ఉంది. సర్వే నంబర్? 87లో దాదాపు 500 గజాల్లో పశు సంవర్ధక శాఖ నిర్మించిన నాలుగు గదుల్లో ఆసుపత్రి కొనసాగుతుంది. వర్షాకాలంలో కురుస్తుండటంతో రోడ్డు వైపు ఉన్న రెండు గదులను ఖాళీ చేసి, వెనక వైపు ఉన్న గదిలోకి పశువుల ఆసుపత్రిని మార్చారు. చాలా కాలంగా సదరు గదులు ఖాళీగా ఉండటంతో, 6 ఏళ్ల క్రితం ప్రభుత్వం వాటిని విజయ డెయిరీకి కేటాయించింది. ఆ రూములకు మరమ్మతులు చేయించిన విజయ డెయిరీ సంస్థ అందులో పాల విక్రయ కేంద్రం నిర్వహిస్తున్నారు.”ఆసుపత్రి భవనం కూల్చివేత విషయమై మాకు సమాచారం, నోటీసులు ఇవ్వలేదు. సీఎంసీ అధికారులే కూల్చి వేశారని తెలిసింది. ఆసుపత్రి భవనం ఫుట్?పాత్? మీదకు వచ్చిందని చెబుతున్నారు. ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడెందుకు వచ్చిందనే విషయంలో సమాధానం లేదు” – శ్రీలతారెడ్డి, మాదాపూర్ పశువుల ఆసుపత్రి వైద్యురాలు అర్ధరాత్రి జేసీబీతో గదుల కూల్చివేతవారం క్రితం భవనం కూల్చివేస్తున్నామని, రెండు రోజుల్లో ఖాళీ చేయాలని సీఎంసీ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 10న మున్సిపల్ అధికారులు మళ్లీ వచ్చి ఖాళీ చేయించారు. ముందు భాగాన్ని మాత్రమే మేం కూల్చివేశాం. పక్కన గదిని ఎవరూ కూల్చివేశారో తెలియదు. అర్ధరాత్రి పూట కూల్చివేతలకు మా సిబ్బంది వెళ్లలేదు. ఆసుపత్రి వెనుక ఉన్న భవనం కోసం కూల్చివేతలు చేశారన్న ఆరోపణల్లో నిజం లేదు”

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా



అమరావతి, నవంబర్ 17: అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. ఈ ఘటనపై ప్రజారోగ్య సంచాలకుడు ఆర్. వెంకటరమణ, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత రాత్రి భోజనంలో సాంబారు తిన్న తర్వాత సుమారు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రికి అధికారులు వివరించారు. నలుగురు విద్యార్థులను గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేశామన్నారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే అవసరమైన వైద్య సేవలు, లక్షణాలను బట్టి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, పరిస్థితి అదుపులోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

17 ఏళ్లకే సేవా పథంలో అడుగులు - మైత్రేయి జిక్కర్ స్ఫూర్తిదాయక ప్రయాణం!

అమరావతి: తండ్రి ఆశయాల సాధన కోసం 17 ఏళ్ల వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాల వైపు మైత్రేయి జిక్కర్ అడుగులేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన ఈ సోషల్ ఆంత్రప్రెన్యూర్, విద్యా సామాజికవేత్త, జీరో గ్రావిటీ అనే సంస్థ నెలకొల్పి సమాజ సేవలో యువతను భాగస్వాములిని చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడుల రూపురేఖలను "ది హ్యాపీ స్కూల్ ప్రాజెక్టు" పేరిట మారుస్తూ వేల మంది నిరుపేద విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతున్నారు. "మనమంతా ఒకరికొకరం తోడుగా ఉండాలి" అనే నినాదంతో సమాజంలోని అట్టడుగువర్గాల మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఏ దిక్కూ లేని నిరాశ్రయుల కోసం షెల్టర్ హోమ్స్ నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మైత్రేయి జిక్కర్ విశేష కృషి చేస్తున్నారు. మైత్రేయి తండ్రి శ్రీకాంత్ జిక్కర్ తొలుత ఐపీఎస్ అధికారిగా, తర్వాత ఐఏఎస్ అధికారిగా పనిచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు.



చిన్నతనం నుంచే క్షేత్రస్థాయి పరిస్థితులను దగ్గర నుంచి చూస్తూ పెరిగిన మైత్రేయికి సేవాభావం అలవడింది. ఆమెకు 14 ఏళ్ల వయసున్నప్పుడు తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ ఘటన ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్న మైత్రేయి సమాజసేవలో యువతను భాగస్వాములిని చేశారు. వారిలో సామాజిక బాధ్యత పెంపొందించటమే లక్ష్యంగా 'జీరో గ్రావిటీ' సంస్థను స్థాపించారు. తర్వాత ఆమె సేవలను విద్య, బాలల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు విస్తరించారు. జీరో గ్రావిటీ సంస్థకు చీఫ్ హ్యాపీనెస్ ఆఫీసర్‌గా మైత్రేయి వ్యవహరిస్తున్నారు. సహానుభూతి, కలిసి పనిచేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాల్ని చాటిచెప్పే వాలంటరీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. 2008లో కేవలం కొద్ది మందితో ప్రారంభమైన జీరో గ్రావిటీ సంస్థతో ఇప్పుడు 3 వేల మందికి పైగా యువ వాలంటీర్లు అనుసంధానమై ఉన్నారు. విద్య, సుస్థిరత, ఆరోగ్యం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. అంతేకాక మైత్రేయి తన తండ్రి పేరిట నెలకొల్పిన డాక్టర్ శ్రీకాంత్ జిక్కర్ ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్య సేవలు అందిస్తున్నారు. సందీపని స్కూల్ ట్రస్టీగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (ఈవీఎం) ద్వారా విద్యార్థి కౌన్సిల్ ఎన్నికల నిర్వహణ వంటి వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. బడుల రూపురేఖలు మార్చేసినిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడులను బాగు చేయటం కోసం మైత్రేయి 'ది హ్యాపీ స్కూల్' ప్రాజెక్టు మొదలుపెట్టారు. బడిగోడలు, పిల్లలకు అందమైన రంగులేసి వాటిపై ఎక్కాలు, అక్షరాలు, పజిల్స్ వంటివి గీయించారు. పిల్లల్ని బడి వైపు ఆకర్షించేలా, ఆడుకుంటూనే పాఠాలు నేర్చుకునేలా పాఠశాలలను తీర్చిదిద్దారు. తరగతి గదుల్లోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా మార్పులు చేశారు. పిల్లలకు కుర్చీలు, బల్లలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, గ్రంథాలయం, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించారు. బడి ఆవరణలో మొక్కలు నాటించారు. వాన నీటిని ఒడిసిపట్టేలా ఏర్పాట్లు చేసి, సౌర విద్యుత్తు సదుపాయం కల్పించారు. అవార్డ్ (2020, 2022ల్లో), బీయింగ్ హ్యూమన్ క్లాతింగ్– రియల్ హీరోస్ క్యాంపెయిన్ వంటి పలు పురస్కారాలు అందుకున్నారు.

టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ – టీడీపీ శ్రేణులకు గాయాలు

నరసరావుపేట : నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గ్రామ పంచాయతీల నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈనేపథ్యంలో పలువురు టీడీపీ శ్రేణులకు తీవ్రగాయాలయ్యాయి. కొండకావూరు, పమిడిమర్రు, చింతలపాలెం, గురవాయపాలెం గ్రామాలకు సంబంధించి కోటప్పకొండలోని కొండకావూరు సచివాలయంలో అధికారులు నామినేషన్ల స్వీకరణ కేంద్రం ఏర్పాటు చేశారు. కర్రలతో దాడులు : మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొండకావూరు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీకి చెందిన అభ్యర్థి, వార్డు సభ్యులు కేంద్రానికి వచ్చారు. అదే సమయంలో టీడీపీ వర్గీయులు అక్కడే ఉన్నారు. ఈక్రమంలో తాము ముందు వెళ్లాలంటే తామంటూ



ఇరుపార్టీల సభ్యులు వాగ్వాదానికి దిగిన నేపథ్యంలో ఈ ఘర్షణ చోటు చేసుకొని ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకునే వరకు వెళ్లింది. వివాదంలో టీడీపీ వర్గీయులకు చెందిన కారును వైఎస్సార్సీపీ వర్గీయులు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి ఒక్కొక్కరితో నామినేషన్లు దాఖలు చేయించారు. టీడీపీ వర్గీయులతో వా గ్వాదం : చిన్నతురకపాలెంలో వైఎస్సార్సీపీ వర్గీయులు నామినేషన్ వేసేందుకు కేంద్రానికి వచ్చారు. ఈక్రమంలో టీడీపీ వర్గీయులతో వాగ్వాదం జరిగింది. ఘటనలో టీడీపీ నాయకుడికి తీవ్రగాయాల య్యాయి. అలాగే పెట్లూరివారిపాలెం నుంచి వైఎస్సార్సీపీ మద్దతుదారులు కాకాని గ్రామంలో కేంద్రానికి చేరుకోగా టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అందరినీ పంపించారు. టీడీపీ శ్రేణులకు తీవ్రంగా గాయ్యాలు : అనంతరం అభ్యర్థితో పాటు మద్దతుదారులను పంపి నామినేషన్లు దాఖలు చేయించారు. అరవింద బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అరవింద బాబు హామీ ఇచ్చారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.. చర్చించిన అంశాలివే..

ఢిల్లీ, నవంబర్ 17: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. భేటీ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను అమలు చేసే అంశాన్ని



నిర్మలా సీతారామన్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ఏపీలో వరుస తుపానులు, ఎల్‌నినో పరిస్థితుల వల్ల జరిగిన నష్టం గురించి కేంద్ర మంత్రి వద్ద ప్రస్తావించారు. అలాగే, ఎల్‌నినో కారణంగా తలెత్తిన సమస్యలనూ వివరించారు. మరోవైపు, అర్నబ్, మురసు తుపాన్ల నష్టానికి సంబంధించిన వివరాలను ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన ఏపీకి ఆర్థికసాయం చేయాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఈ భేటీ అనంతరం సాయంత్రం ఢిల్లీలో ఓ శుభకార్యానికి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ఇంట్లో జరిగే శుభకార్యానికి ఆయన హాజరుకానున్నారు. ఆ తర్వాత ఈరోజు రాత్రికి అమరావతికి తిరుగు ప్రయాణం కానున్నారు.

పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు.. బుధవారం డిశ్చార్జ్ చేయనున్న వైద్యులు



కర్నూలు, నవంబర్ 17: కోర్టు ఆదేశాల ప్రకారం.. రాప్తాడు కేసు నిందితుడు హేమంత్‌కు నాలుగు రోజులుగా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్యం మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు.నిందితుడు హేమంత్‌కు మెరుగైన వైద్యాన్ని అందించామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ?కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో నిందితుడికి చికిత్స అందించామన్నారు. నిందితుడి బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు నార్మల్‌గా ఉన్నాయని వెల్లడించారు. నిందితుడు హేమంత్ పూర్తిగా కోలుకున్న నేపథ్యంలో.. బుధవారం ఉదయం అతడిని డిశ్చార్జ్ చేయనున్నట్లు డా. వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా.. పోలీసులు.. వైద్యుల నివేదికను జడ్డికి సమర్పించిన అనంతరం.. నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.

ఏపీలో పెరిగిన స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ కో-ఆర్డినేటర్ల జీతాలు.. ఎవరికి ఎంతంటే?

అమరావతి: ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలోని కాంట్రాక్టు ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగాల్లో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్ల వేతనాలను 23 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా పెంపుతో జిల్లా కో-ఆర్డినేటర్ల (డీసీ) వేతనం ప్రస్తుతం ఉన్న రూ. 36,000 నుంచి రూ. 44,280కి పెరగనుంది. అదేవిధంగా, అసిస్టెంట్ జిల్లా కో-ఆర్డినేటర్లు (ఏడీసీ), టౌన్ కో-ఆర్డినేటర్ల (టీసీ) జీతం రూ. 27,000 నుంచి రూ. 33,210కి చేరనుంది. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక బాధ్యతలను ఈ కో-ఆర్డినేటర్లు నిర్వర్తిస్తున్నారు. 2020లో కాంట్రాక్టు పద్ధతిలో విధుల్లో చేరిన వీరికి ఇప్పటివరకు వేతన సవరణ జరగలేదు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వీరి విజ్ఞప్తిపై ప్రభుత్వం తాజాగా సానుకూలంగా స్పందించి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో కో-ఆర్డినేటర్లకు ఆర్థికంగా ఊరట లభించనుంది.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com